THE ANDHRA PATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

# ఆంధ్రపత్రిక

3/8/37

శ్రీమద్భగవద్గీత
(గ్రంథకర్త)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 270 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 2-1-1952 వెల 1 అణా. హాలీ 0-1-2

# ఇప్పటికి పూర్తిఅయిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నూటికి 65 స్థానాలు లభించినవి

## పోలింగు పూర్తిఅయిన మర్నాడే ఫలితాలప్రకటనకు ఏర్పాట్లు

### మనరాష్ట్రంలో నేటినుంచే వోటింగు ప్రారంభం

మద్రాసు, జనవరి 1 : నేటివరకూ దేశం మొత్తం మీద 23 పార్లమెంటు స్థానాలకూ, 201 రాష్ట్ర అసెంబ్లీ స్థానాలకూ ఫలితాలు ప్రకటింపబడినవి. 23 పార్లమెంటు స్థానాల్లోనూ కాంగ్రెసుకు 17 స్థానాలు లభించినవి రాష్ట్ర అసెంబ్లీల 201 స్థానాల్లోనూ కాంగ్రెసుకు 126 స్థానాలు వచ్చినవి. మొత్తంమీద కాంగ్రెసుకు నూటికి దాదాపు 63 స్థానాలవరకూ లభించినవి మిగతా అన్నిపార్టీలకూ కలిసి నూటికి 37 స్థానాలకు తక్కువగానే లభించినవి

మద్రాసు, జనవరి 1 : నేటివరకూ దేశం మొత్తం మీద 23 పార్లమెంటు స్థానాలకూ, 201 రాష్ట్ర అసెంబ్లీ స్థానాలకూ ఫలితాలు ప్రకటింపబడినవి. 23 పార్లమెంటు స్థానాల్లోనూ కాంగ్రెసుకు 17 స్థానాలు లభించినవి రాష్ట్ర అసెంబ్లీల 201 స్థానాల్లోనూ కాంగ్రెసుకు 126 స్థానాలు వచ్చినవి. మొత్తంమీద కాంగ్రెసుకు నూటికి దాదాపు 63 స్థానాలవరకూ లభించినవి మిగతా అన్నిపార్టీలకూ కలిసి నూటికి 37 స్థానాలకు తక్కువగానే లభించినవి

### మైసూరు ప్రజలకు నెహ్రూ సందేశం

బెంగుళూరు, డిసెంబరు 31 : కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు పండిత నెహ్రూ మైసూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను, అభినందనలను అందజేస్తూ ఈ క్రింది సందేశమిచ్చారు "మన మహాసంకల్ప సాధనకు అనగా భారతదేశ భవ్యతను సాధించే సంకల్పాన్ని వీడితివను, నిరుద్యోగము లేకుండాచేసి దేశము సుసౌభాగ్యవంతంచేసే సంకల్పాన్ని సాధించడానికి ఈ సంవత్సరము మనము దీక్షతో కృషిచేసెదముగాక! ఈ సంవత్సరమున మన సంకల్పము సిద్ధించుగాక! రాబోవే ఎన్నికలలో పోటీలు కాంగ్రెసు అభ్యర్థులకు పోటుయిచ్చి భారత చరిత్రలో ఈ నూతన మహాఘట్టంలో మనమందరము ఏకముగావుండేటట్లు చూస్తారని విశ్వసిస్తున్నాను"

## "మనకు పరమశత్రువైన దారిద్ర్యంపై యుద్ధం ప్రకటించి విజయసాధనకు సమాయత్తంకండి"

### భారత ప్రజానీకానికి పండిట్ నెహ్రూనూత్నసంవత్సరసందేశం

#### "వస్తూత్పత్తిని అధికం చేస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం"

కలకత్తా, డిసెంబరు 31 "నూతనము, సౌభాగ్యసమృద్ధము, బలీయము అయిన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిజ్ఞ చేయండి. మన పరమశత్రువైన దారిద్ర్యంపై యుద్ధం ప్రకటించండి శాంతియుతమైన ఈ యుద్ధంలో సైనికులుగా చేరండి" అని నూతన సంవత్సరారంభావసరమున అనన్పాల్‌లో ఒక లక్షమంది మహాజనము సమావేశమై వున్న సభలో ఉపన్యసిస్తూ కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు పండిత నెహ్రూ ఉద్బోధించారు

పశ్చిమబెంగాలులో మూడురోజులు పర్యటించడానికి పండిత నెహ్రూ నేడు ఆహామునుండి విమానంలో ఖరగ్‌పూరువచ్చి, అద్భుత రైల్వే పనివారి మహాసభలో ఉపన్యసించి, తిరువాత అసన్సాలు, బర్ద్వాన్, చిన్‌సూరా, పరాంపూర్లలో ఉపన్యాసాలు చేశారు అసన్సోల్ కలకత్తాలమధ్య 150 మైళ్ల పర్యంతం ప్రక్కోండమైన జన సమూహాలు పండిత నెహ్రూకు జేజేలతో సుస్వాగతం చెప్పాయి.

ఖరగ్‌పూర్లో నెహ్రూ రైల్వేకార్మికుల సభలో ఉపన్యసిస్తూ పేదవారికి కోసం కుక్క గొడుగులతో పుట్టిన పశువులు పెంపొందిస్తున్న మన తత్వాన్ని, సంకుచిత రాష్ట్ర తత్వాన్ని విడివాడాలని కోరారు. అసన్సాలులో ఒక లక్షమంది కార్మికులు సమావేశమైన సభలో ఉపన్యసిస్తూ మనకు పరమ శత్రువైన "లేమి"పై యుద్ధం ప్రకటించాలనీ, శాంతి యుతమైన ఈ యుద్ధంలో అందరూ సైనికులుగా చేరాలని ఉద్బోధించారు బెంగాలు బీహారు పరిశ్రమల్లో యిబ్బందులు విస్తరిస్తున్న పారిశ్రామిక ప్రాంతమునుండి వేలకు వేల కార్మికులున్నూ, ఇతరులున్నూ తమ పని పాటలను కట్టిపెట్టి నెహ్రూ దర్శనార్థం వచ్చారు. అసన్సాలునుండి పండిత నెహ్రూ మోటారులో 66 మైళ్ల దూరానవున్న బర్ద్వాన్ వెళ్లారు. త్రోవలో ఉత్సాహ పూరితులగు స్త్రీ పురుషులు వేలాదిగా ఆయనకు స్వాగతం చెప్పారు పుష్పమాలలను, పుష్పగుచ్ఛాలను సమర్పించారు ఈ పువ్వులను నెహ్రూ తిరుచుటూ మూగిన పిల్లలకు పంచిపెట్టారు

బర్ద్వాన్ మహాసభలో ఉపన్యసిస్తూ పండితుడు మత తత్వాన్ని తీవ్రంగా ఖండించారు. హిందూ మహాసభ, అకాలీదళము, ఆర్ ఎస్ ఎస్ జన సంఘము మతతత్వ ధూయిష్టమైన సంస్థలన్నారు మతతత్వాన్ని నిర్మూలించేయకపోతే దేశానికి మహాపకారం చేకూరుతుంది మతతత్వం ముస్లిమ్‌లీగులో ప్రారంభమైంది మతతత్వాన్ని కాంగ్రెసు ప్రతిఘటించింది విదేశీయ సామ్రాజ్య తత్వాన్ని యెదుర్కొని పోరాడే ఉద్యమంలో కాంగ్రెసు అన్నిమతాలవారిని ఏకం చేసింది. కాని దురదృష్టవశమున మతతత్వం వ్యాపింప సాగింది అఖరుకు పరిస్థితులు దుర్భరంకాగా, స్వాతంత్ర్యం సాధించాలనే వేగిరపాటువల్లనే, మతతత్వాన్ని నిర్మూలించాలనే వేగిరపాటువల్లను కాంగ్రెసు విభజనకు వొప్పుకున్నది. స్వాతంత్ర్యం కొనం విభజనకు అంగీకరించాల్సివచ్చినది ఇప్పుడు కాంగ్రెసుపైఆరోపణలు చేసినవారు ఈ సిద్ధాంతాలను అంగీకరించినవారే డాక్టర్ ముఖర్జీ, శ్రీ రాజగోపాలాచారి తెలిపారనే విషయం ప్రతివాడికీ తెలిసివున్నది జనసంఘము పార్టీస్థాపకులనికి మన పైవ్యాఖ్యలను పడిపాఇవి కొంత సమయము ఇది విపరీతము, హాస్యాస్పదము జనసంఘ నాయకులకుగూడా యిది బాగా తెలుసును రాజకీయాలు వీధులలో అడుకునే కుఱ్ఱవాండ్ల ఆటకాదు ఆర్ ఎస్. ఎస్ వారు కాత్రిలూట రహస్యంగా సభలు, సమావేశాలు జరుపుకున్నారు ఈ ఘోషా విధానం వారి కాదు రాజకీయ విధానాన్ని ఇనుమడింప

2 వ పేజీ చూడుడు

## ఆదాయపు పన్ను మొత్తంనుంచి రాష్ట్రాల వాటా ఎక్కువ చేయాలి

### ఆర్థిక సంఘానికి మద్రాసు ప్రభుత్వ సూచన

మద్రాసు, డిసెంబరు 31 : ఆదాయపు పన్ను మొత్తంలో నుంచి రాష్ట్రాలకు కేటాయించిన సొమ్మును 100 కి 50 వంతులనుంచి 60 వంతులకు పెంచాలని మద్రాసు ప్రభుత్వంవారు భారత ఆర్థికసంఘానికి విజ్ఞప్తి పంపిస్తూ నివేదించారని తెలుస్తోంది

రాష్ట్రాలకు కేంద్రానికి సంపత్తులు ఎలాఉండాలి, రాబోయే పదేళ్లలో ఖర్చులు ఎల్లాఉండాలో చెప్పవలసిందని వారు రాష్ట్రాలకు కోరారు మద్రాసు ప్రభుత్వంవారు తమ నివేదికలో ఈ అంశాలను తెలియపరుచుతున్నారు

"ఇప్పుడుఉంటే పరిస్థితులలో రాష్ట్రాలయొక్క జాబాలను పెంచితే చేసేగాని లాభంలేదు ఇప్పుడు పంచడానికి కేటాయించిన మొత్తాన్ని పెంచితే చేసేగాని రాష్ట్రాలకు వచ్చే వాటాలకు భంగకరములగు పరిణామాలు ఉండజాలవు ఆయారాష్ట్రాల వాటాల నిర్ణయించడంలో జనాభాకు ప్రధానంగా తీసుకోవాలి పారిశ్రామికంగా బాగా వృద్ధిఅయిన రాష్ట్రాలకు కేంద్రం నుంచి అంతగా సహాయం అవసరం లేదు వెనుకబడినప్రాంతాలకు కేంద్రం సహాయం అవసరం. అస్సాం, ఒరిస్సావంటి వెనకపడిన రాష్ట్రాలకు ప్రత్యేక ఆదరాన్ని చూపడంలో మాకు ఆక్షేపణలేదు ఆదాయం ఎక్కువ వస్తోందన్న ప్రాంతాలకు ప్రత్యేక ఆదరం చూపాలనే వాదానికి మేము ఒప్పుకోము. ఆదాయం పన్ను దేశం యావత్తు నుంచి వసూలయ్యేది అందుకల్ల వసూళ్లమీదట్టిగాక అవసరాలను బట్టి విశాఖాలు పంపకాలు ఇవ్వాలి దేశముఖ్ అవార్డు ననుసరించి అది వరకు వచ్చేదానికన్న కేంద్రానికి 17½% మద్రాసు రాష్ట్రానికి దక్కులు పడుతోంది 'ఎ' తరగతి రాష్ట్రాలలో నివసించే జనాభాలో అయిదవ వంతు చెన్నరాష్ట్రంలో నివసిస్తున్నారు దాని వసూళ్లు చెన్న రాష్ట్రానికి వాటా 20% కు పెంచాలి

"అభివృద్ధి ప్రణాళికలకు సూదాలాగాసహాయపడాలి ప్రస్తుతం అంచనాల ప్రకారం చెన్నరాష్ట్రానికి చాలా లోటువస్తుంది కి కోట్లు ఏటా వచ్చే ఆదాయపుపన్నువాటా రెండు కోట్లు ఇతరగ్రాంటులు లెక్కలోకి తీసుకోలేదు రాబోవు అయిదేళ్లలోగూ 50 కోట్లకుమించి లోటువస్తుంది విద్యకు, వస్త్రాలకు పంచవర్షప్రణాళికలో చాలా తక్కువగ్రాంటులు ఇవ్వబడినవి కి కోట్ల యాభై ఐదు విద్యకు కేటాయించబడినది రాష్ట్రప్రభుత్వం అంతకుమించే ఖర్చుచేస్తోంది రస్తాలకు యూ కి కోట్లు కేటాయించబడినవి అయితే రాష్ట్రప్రభుత్వ కార్యక్రమం ప్రకారం ఇంకా చాలాధనంకావాలి.

పంచవర్ష ప్రణాళిక అమలుచేసినా ఈ రెండువిషయాల్లో అభివృద్ధి కన్పించదు కాబట్టి నిర్బంధిస్తూ నిర్బంధసార్వజనీన ప్రాథమికవిద్య అమలుజరగాలి ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలకు సహాయపడే టప్పుడు ఇవన్నీ దృష్టిలో వుంచుకోవాలి."

## నదీలోయప్రాజెక్టులకు రూ 54 కోట్లు అప్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 31 : సర్వమామ సంవత్సరం 1951 52 లో వివిధ నదీలోయ ప్రాజెక్టులకు భారత ప్రభుత్వము 54 కోట్ల రూపాయల పైచిలుకు అప్పులుగా యిచ్చిందని అధికారిక లెక్కలు తెలుస్తున్నది వీటిలో కేంద్ర ప్రభుత్వ ద్రవ్యసహాయం పొందుతున్న దామోదరవ్యాలీ కార్పొరేషను, హీరాకుడ్ ప్రాజెక్టు భక్రానంగల్ ప్రాజెక్టు హరికాస్త్రీమలకు 40 కోట్ల రూపాయలు ప్రత్యేకించారు. తక్కిన 14 కోట్ల కి లక్షల రూపాయలను రాష్ట్రీయ ప్రభుత్వాలకు, అని ప్రారంభించిన ప్రాజెక్టులకు యిచ్చారు.

## భారత విదేశాంగ విధానం

### ఆర్థికమంత్రి ప్రశంస

బొంబాయి, డిసెంబరు 31 : మన విదేశాంగవిధానం గమన ఇప్పటిలాగే ఇకముందుగూడావుండేటట్లు చేయవలసిందని ఇండియాకు పెట్టుబుట్ట గట్టిగా లభిస్తాయని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ నేడిచ్చటి జరిగిన ఒక బహిరంగసభలో ప్రకటించారు.

భారతప్రభుత్వం అనుసరించిన విధానము కొన్న పంచవర్షప్రణాళికను మొదటిసాలులో అమలు జరపడానికి విదేశాలనుంచి 60 కోట్ల పెట్టుబడి అవసరం అవుతాయని అయన అన్నారు. గోధుమలు అప్పు ఇచ్చిన దాని విలువ గూడా కట్టుకుంటే ఈ విదేశ ఋణం 90 కోట్ల రూపాయలదాకా వస్తుంది

దేశం అభివృద్ధి పొందాలంటే ప్లానింగుకన్నా ముందుమార్గం లేదని తమకు విశ్వాసం కుదిరిందని శ్రీ దేశముఖ్ స్పష్టంచేశారు' మొట్టమొదట నెహ్రూ ఈ ప్లానింగు విషయమై అప్పుడు ఆర్థికమంత్రిగావున్న జాన్ మతాయ్‌తో కదపగా, ఆయన అందుకు అనుమతించలేదు ఆ తత్వాన్ని నెహ్రూ విడిచి అడిగారు నేనుకూడా సమ్మతించినట్లు అయన చెప్పారు

ఇంకో రెండు నెలల్లో పంచవర్ష పద్ధతి ప్రభుత్వం వారి పరిశీలనకు వస్తుందని, మరి ప్రభుత్వంవారికి దీర్ఘ సమర్పించేలోపుగా గోధ్రా ప్రభృతులు జల్లడించిన అభివృద్ధి పథకాలు అన్నిగూడా పరిశీలించి, అవసరమైతే అందుకుతగినవుగా ప్రణాళికల్లో కొన్ని మార్పులుగూడా కలిపవలసివారు చేస్తారని ఆర్థికమంత్రి దేశముఖ్ - వల్ల చెప్పాడు

## బర్మాలో బోట్లు ప్రమాదము

### 200 మంది మరణము

రంగూన్, డిసెంబరు 31 : రంగూనుకు 100 మైళ్లదూరాన, పాల్వీకి సదిలో ఒకబోటు తలక్రిందులైంది ఈ ప్రమాదంలో 200 మంది మునిగిపోయి వుంటారని అన్న సూచనలు ఈ ప్రమాదానికి కారణం తెలియలేదు.

## గత సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తిలో పెరుగుదల

### ఆహారధాన్యాల విషయంలో మార్పేమీలేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 31 పారిశ్రామిక కోత్పత్తులలో పెరుగుదల, ధరల ప్రమాణంలో కొంచెంగా తగ్గుదల. చెప్పులూ బాటాకేట్లో కిటకిట— ఇవి 1951 లో భారతదేశ ఆర్థిక పరిస్థితులో కనపడిన ముఖ్యాంశాలు పైకారణాలవల్ల ఎగుమతులు పెరిగి విదేశీ వ్యాపారంలో మిగులు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఆహారోత్పత్తి విషయంలో మాత్రం అభివృద్ధిలేదని పించటం లేదు

ఆహారోత్పత్తిలోనూ, సేకరణలోనూ కూడా అభివృద్ధిలేదు

ఈ ఏడాది నెలవారీ పారిశ్రామిక కోత్పత్తులు 1946 ఉత్పత్తుల కన్నా అయిదారంతు ఎక్కువగా ఉన్నవి ముడిపదార్థాల కొరత ఉన్నప్పటికీ, ఉక్కు, గుడ్డలు, జనుము, సిమెంటు కిరసనాయిలు పంచదార మొదలయిన 40 ముఖ్య పరిశ్రమల ఉత్పత్తిలో అభివృద్ధిని సాధించినవి "

1951 మొదటి అర్ధభాగంలో ముఖ్య పరిశ్రమల ఉత్పత్తులు ఈ విధంగా ఉన్నవి

వస్త్ర పరిశ్రమ 201, 40,00,000 గజాల గుడ్డ, 63 కోట్ల 10 లక్షల పొన్ల నూలు జనుము 4,26,700 టన్నులు ముడిజనుము 45 లక్షల రేట్లు గడిచిన ఏడాదిలో చోటు భరత స్థాయిలో 20 పాయింట్ల తగ్గుదల కనిపించినది మొత్తంమీద మూల్యాంకం 450 నుంచి 440 పాయింట్లకు తగ్గినది

వ్యాపారం రేటును 8% నుంచి 8½% కు పెరగటంవల్లను, వ్యాపార లావాదేవీలు మందగించటం వల్లను, ప్రభుత్వ సెక్యూరిటీలను రిజర్వుబ్యాంకు కొనకుండా ఉన్నందువల్లనూ డబ్బుకు కటకట ఏర్పడినది

1951 లో ఆహార దిగుమతులు 45 లక్షల టన్నులు. దేశంలో ఉత్పత్తి 41 లక్షల టన్నులు మాత్రమే ధాన్య సేకరణ గత సం॥ కన్నా కి లక్షల టన్నులు తగ్గింది అయితే మన ఉత్పత్తి కిరసనాయిలు అద్భుతంగా పెరిగితే తప్ప, లేకపోతే 1952 లో కూడా 35 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసి ఉంటుంది.

## ఫార్మోజాలో కమ్యూనిస్టు వ్యతిరేక కేంద్రనిర్మాణానికిసన్నాహాలు

### చాంగ్‌కైషేక్ అండనున్న అమెరికన్ సైనికసలహాదార్ల సంఖ్య హెచ్చింపు

తైపే, డిసెంబర్ 31 ఫార్మోజాలోని అమెరికన్ సైనిక సలహాదార్ల సంఖ్య 700 కి పెంచబడుతుందని ఆ సలహా సంఘాధ్యక్షుడు జనరల్ విలియం చేడ్ నేడిక్కడ ఉగాది సందేశంలో పల్లడించారు

"1952 లో ఫార్మోజా అతి బలిష్ఠ సైనిక కేంద్రం గానూ, కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాలకు కేంద్రంగానూ తీయాలని అవుతుంది ఈ ద్వీపం మీద కానీ లేక 'తీరతీర కల్లోలిత' ప్రాంతాల్లోకానీ జరిగే 'దాడ్య'ల్లో చైనా అమెరికాలు పరుకరించగలవు అని ఆయన అన్నారు.

## ఇండో చైనాలో కొమింటాంగ్ సైనికులు

సైగాన్, డిసెంబర్ 31 : రెండు సంవత్సరాల నుంచీ ఇండో చైనాలో నిర్వహించి ఉంచబడ్డ కొమింటాంగ్ సైనికులు క్రిస్మస్ రోజున నిరసన ప్రతిఘటనలు నేడు అధికారికంగా ప్రకటించబడ్డది అయితే అశాంతిగా సంఘటనలేమీ జరగలేదు

చైనా అంతర్యుద్ధంలో ఓడిపోయిన కొమింటాంగ్ సైనికులు చాలామంది పరిహద్దును దాటి ఇండో చైనాలోకి ప్రవేశించగా ఫ్రెంచి అధికారులు వారిని నిరాయుధులనుచేసి ఇంటర్న్ చేశారు

ఐక్యాలలో కూడా ఇట్లాగే ప్రవేశించిన కొమింటాంగ్ సైనికులు ఆ ప్రభుత్వానికి చాలా ఆందోళన కలిగిస్తున్నారు

## త్వరగా ఫలితాల ప్రకటనకు ఏర్పాట్లు

మదరాసు, జనవరి 1 : ఈ రాష్ట్రంలో జనరల్ ఎన్నికల ఫలితాలు జనవరి 3 నుండి శరపరంపరగా వెలువడుతాయి పోలింగ్ అయిన తరువాత పెంటనే మళ్లా జీ ఓట్ల లెక్కింపు ప్రారంభించవలెనని రిటర్నింగ్ ఆఫీసర్లకు ప్రధాన ఎన్నికోద్యోగి వుత్తర్వులిచ్చినట్లు తెలుస్తోంది.

ఓట్ల లెక్కింపు ఆలస్యం కావడం డానూ, కుంభకోణం ఏమీ జరగకుండానూ, భద్రతాదృష్ట్యాకూడా ఆలోచించి ప్రధాన ఎన్నికోద్యోగి ఈ నూతన చేసినట్లు తెలుస్తోంది

8 పార్లమెంటరీ నియోజకవర్గాలలో 54 అసెంబ్లీ నియోజక వర్గాలలో జనవరి 3 లేదీన ప్రారంభమయ్యే పోలింగ్ ఇండియా జనాభాలో అరవంతు జనాభాగలిగిన ఈ రాష్ట్రంలో మూడు వారాలపాటు జరిగే ఎన్నికలకు వాంది

మొదటిరోజున 18 వేల సదరపు మైళ్ల విస్తీర్ణంలో పోలింగ్ జరుగుతుంది పోలింగ్‌కు ఏర్పాటన్నీ పూర్తి అయ్యాయి. ఇవ్వాళ రాజమండ్రి, ఒంగోలు, బళ్లారి, నెల్లూరు, కడలూరు, మధుర, దక్షిణ కెనరా (ఉత్తరం) పార్లమెంటు నియోజకవర్గాలు పార్లమెంటుకు 14 మరియు (అందులో 6 రిజర్వు) రాష్ట్రఅసెంబ్లీ 16 రిజర్వుస్థానాలుచెర్చి 70 మందిని ఎన్నుకుంటాయి

ఈ నియోజకవర్గాలలోని 50 లక్షల ఓటర్లు 68 గురు అభ్యర్థులనుండి భవిష్యత్ పార్లమెంటు సభ్యులను ఎన్నుకోవలసివుంది అభ్యర్థులలో ప్రముఖులు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఉత్రినివాసులల్లయ్య పార్లమెంటు సభ్యురాలుగా వుంటున్న శ్రీమతి దుర్గాబాయి, రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు శ్రీయన్ యస్ వరదాచారి, మలబార్ కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ నాయకుడు శ్రీ కె కొలప్పన్, శ్రీ కె వి జనరాజ్‌పాలే (పూర్వపు కేంద్ర కాబినెట్ సభ్యుడు) వి కె భండారి (పోలీసు)

శ్రీ ముల్లయ్యను ఓడించాలని హెడ్డు భండారీలు కృషిచేస్తూవున్నారు వీరందరు దక్షిణకెనరా పట్టణాల్లో పల్లెల్లో ఇంటింటికీ తిరిగి

(2-వ పేజీ చూడుడు)

## బ్రిటన్-ఈజిప్టు తగాదాలో ఎవరి మధ్యవర్తిత్వాన్ని అర్థించడంలేదు

### ప్రధాని నహాస్‌పాషా స్పష్టీకరణ: బ్రిటిష్ సైనికోద్యోగుల హత్యకు కైరో పత్రిక ప్రేరేపణలు

కైరో, డిసెంబరు 31 : ఈజిప్టు రాజు ఫరూక్ "ఈజిప్టు, సూడానుల రాజు" ఇండోనీషియా గుర్తించినట్లు ఈజిప్టు రాష్ట్రీయ విదేశాంగమంత్రి ఇబ్రహీమ్ ఫరాగ్ పాషా నేడు ప్రకటించారు

ఇంతవరకు ఫరూక్ రాజు సూడాన్ ప్రతిపత్తిని గుర్తించినదేశం పర్షియా ఒక్కటే ఫరూక్ "ఈజిప్టు సూడానులరాజు"గా ప్రకటిస్తూ డిసెంబరు 16 వ తేదిని ఈజిప్టు పార్లమెంటు ఒక చట్టం చేసినది.

#### మధ్యవర్తిత్వ ప్రయత్నాలపట్ల ఈజిప్టు వైఖరి

ఆంగ్లో-ఈజిప్షియన్ వివాదం పరిష్కరించే ప్రయత్నంలో మధ్యవర్తిత్వం నెరపమని ఈజిప్టు ఎవరినీ అభ్యర్థించలేదని మరొకపర్యాయం స్పష్టపరచగోరుతు"న్నట్లు ఈజిప్టు ప్రధాని నహాస్ పాషా ఈరోజు ప్రకటించారు

మధ్యవర్తిత్వం నెరపమంటూ ఈజిప్టు ఇతరులను అభ్యర్థించినట్లు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు "బ్రిటన్‌తో ఏర్పడిన వివాదం విషయంలో ఈజిప్టు అవలంబించిన వైఖరి ప్రపంచ మంతటికీ తెలిసినదే ఈ వైఖరిలో మార్పేమీలేదు బ్రిటిష్ సైన్యాలు వెంటనే ఎట్టి షరతులు లేకుండా సూయెజ్ కాలువ ప్రాంతంనుండి వైదొలగాలి ఈజిప్టు సార్వభౌమాధికారంక్రింద ఈజిప్టు, సూడాన్‌లు ఐక్యంకావాలి ఈజిప్టుప్రజలు ఇంతకన్నా మరేమీ కోరడంలేదు మధ్యవర్తిత్వం విషయంలో వ్యాపించిన వదంతులన్నిటికీ సమాధానం ఇదే"

#### జనరల్ ఎక్స్‌మైన్ హత్యకు బహుమానం

సూయెజ్ కాలువ ప్రాంతంలోని బ్రిటిష్ సైన్యాల అధిపతి జనరల్ సర్ జార్జి ఎర్ స్కైన్‌ను హత్యచేసినవారికి 1,000 ఈజిప్షియన్ పౌండ్లు బహుమతి చేయడానికి నిశ్చయించినట్లు ఈజిప్షియన్ పత్రిక "అల్ గొబూర్ అల్ మిస్రీ" ఈరోజున ప్రకటించినది ఒక్కొక్క బ్రిటిషు సైన్యాధికారి హత్యకు 100 పౌండ్లు బహుమతి ఇవ్వబడుతుందని కూడా ఆ పత్రిక సూచించినది.

#### ప్రేలుడు పరికరుల స్వాధీనం

ఇస్మాయిలీయా, డిసెంబరు 31 సూయెజ్ కేవలో కొన్ని పడవలలో ఉన్న ప్రేలుడు పరికరాలను బ్రిటిషు సైన్యాలు పశ్చిమదిశనున్నవి ఆ పరికరాలను వాటి గమ్యస్థానానికి పంపకుండా ఉండడం తమ అభిమతం కాదనీ, వాటివల్ల బ్రిటిషు ప్రజలు, సైనికుల ప్రాణాలకు అపాయం లేకుండా చేయడానికి ఈచర్య జరుపబడినదనీ సైన్యాధికారులప్రతినిధి ఒకరుప్రకటించారు

ఎల్ ఎల్ కబీర్ ప్రాంతంలో బ్రిటిషు సైనికులకు, ఈజిప్షియన్ పౌరులకు వాదాలకు పాయుధ సంఘర్షణ జరిగినది తిత్పలితంగా ఇరువురు ఈజిప్షియన్ విద్యార్థులకు తీవ్రమైన గాయాలు తగిలినవి మరొకవిద్యార్థి పాలు పైకాడు

(3 వ పేజీ చూడుడు)

## సఖలిన్ ద్వీపంనుండి సైబీరియాకు వారధి నిర్మాణం

టోకియో, డిసెంబరు 31 : రష్యన్ ఇంజనీర్లు సఖలిన్ ద్వీపంనుండి సైబీరియా భూభాగంవరకు వారధి నిర్మించినట్లు ఇక్కడి అధికారవర్గాలవారు చెబుతున్నారు సఖలిన్ ద్వీపంనుండి సైబీరియా భూభాగంవరకు ఉన్న 10 కిలోమీటర్ల పొడవున్న అయిన సముద్రాన్ని పూడ్చివేయడం 1950 వేసవిలో ముగిసినదట డెఖుటుస్క్ సముద్రంనుండి నీటి శీతలవాయువుల వల్ల వాడివాడ్ కేవులో నీరు ఘనీభవించకుండా చేసినిమిత్తం ఆక్కడి సముద్రం పూడ్చబడినది దీనివల్ల వ్లాడివాడ్ కేవులోనే కాక, జపాన్ సముద్రంలో అంతటాకూడా తీవ్రమైన పరిస్థితి మార్పు కలుగుతుందని తెలుస్తున్నది

## గ్రాహం నివేదిక

### జనవరి 8 న విచారణ

కాబట్టిండి డిసెంబరు 31 కాశ్మీరు సమస్యపై డాక్టర్ గ్రాహం సమర్పించిన రెండవనివేదికను భద్రతా సంఘం జనవరి 8 వ తారీఖునగా విచారణలోనికి తీసుకుంటుందని కాశ్మీరు వ్యవహారాల మంత్రి డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ నేడు ఇక్కడ చెప్పడం చారు. వివిధదేశాల ప్రతినిధులు నివేదికపై యేకాభిప్రాయానికి రావడానికి తిరువాతి భద్రతా సంఘ సభ్యులు కూడా పడుతుండవని అయన అన్నారు

## "మనకు పరమశత్రువైన దారిద్ర్యంపై యుద్ధం ప్రకటించి విజయసాధనకు సమాయత్తంకండి"

### భారత ప్రజానీకానికి పండిట్ నెహ్రూనూత్నసంవత్సరసందేశం

#### "వస్తూత్పత్తిని అధికం చేస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం"

కలకత్తా, డిసెంబరు 31 "నూతనము, సౌభాగ్యసమృద్ధము, బలీయము అయిన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిజ్ఞ చేయండి. మన పరమశత్రువైన దారిద్ర్యంపై యుద్ధం ప్రకటించండి శాంతియుతమైన ఈ యుద్ధంలో సైనికులుగా చేరండి" అని నూతన సంవత్సరారంభావసరమున అనన్పాల్‌లో ఒక లక్షమంది మహాజనము సమావేశమై వున్న సభలో ఉపన్యసిస్తూ కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు పండిత నెహ్రూ ఉద్బోధించారు

పశ్చిమబెంగాలులో మూడురోజులు పర్యటించడానికి పండిత నెహ్రూ నేడు ఆహామునుండి విమానంలో ఖరగ్‌పూరువచ్చి, అద్భుత రైల్వే పనివారి మహాసభలో ఉపన్యసించి, తిరువాత అసన్సాలు, బర్ద్వాన్, చిన్‌సూరా, పరాంపూర్లలో ఉపన్యాసాలు చేశారు అసన్సోల్ కలకత్తాలమధ్య 150 మైళ్ల పర్యంతం ప్రక్కోండమైన జన సమూహాలు పండిత నెహ్రూకు జేజేలతో సుస్వాగతం చెప్పాయి.

ఖరగ్‌పూర్లో నెహ్రూ రైల్వేకార్మికుల సభలో ఉపన్యసిస్తూ వేలాదిగా కోసం కుక్క గొడుగులతో పుట్టిన పశువులు పెంపొందిస్తున్న మన తత్వాన్ని, సంకుచిత రాష్ట్ర తత్వాన్ని విడివాడాలని కోరారు. అసన్సాలులో ఒక లక్షమంది కార్మికులు సమావేశమైన సభలో ఉపన్యసిస్తూ మనకు పరమ శత్రువైన "లేమి"పై యుద్ధం ప్రకటించాలనీ, శాంతి యుతమైన ఈ యుద్ధంలో అందరూ సైనికులుగా చేరాలని ఉద్బోధించారు బెంగాలు బీహారు పరిశ్రమల్లో యిబ్బందులు విస్తరిస్తున్న పారిశ్రామిక ప్రాంతమునుండి వేలకు వేల కార్మికులున్నూ, ఇతరులున్నూ తమ పని పాటలను కట్టిపెట్టి నెహ్రూ దర్శనార్థం వచ్చారు. అసన్సాలునుండి పండిత నెహ్రూ మోటారులో 66 మైళ్ల దూరానవున్న బర్ద్వాన్ వెళ్లారు. త్రోవలో ఉత్సాహ పూరితులగు స్త్రీ పురుషులు వేలాదిగా ఆయనకు స్వాగతం చెప్పారు పుష్పమాలలను, పుష్పగుచ్ఛాలను సమర్పించారు ఈ పువ్వులను నెహ్రూ తిరుచుటూ మూగిన పిల్లలకు పంచిపెట్టారు

బర్ద్వాన్ మహాసభలో ఉపన్యసిస్తూ పండితుడు మత తత్వాన్ని తీవ్రంగా ఖండించారు. హిందూ మహాసభ, అకాలీదళము, ఆర్ ఎస్ ఎస్ జన సంఘము మతతత్వ ధూయిష్టమైన సంస్థలన్నారు మతతత్వాన్ని నిర్మూలించేయకపోతే దేశానికి మహాపకారం చేకూరుతుంది మతతత్వం ముస్లిమ్‌లీగులో ప్రారంభమైంది మతతత్వాన్ని కాంగ్రెసు ప్రతిఘటించింది విదేశీయ సామ్రాజ్య తత్వాన్ని యెదుర్కొని పోరాడే ఉద్యమంలో కాంగ్రెసు అన్నిమతాలవారిని ఏకం చేసింది. కాని దురదృష్టవశమున మతతత్వం వ్యాపింప సాగింది అఖరుకు పరిస్థితులు దుర్భరంకాగా, స్వాతంత్ర్యం సాధించాలనే వేగిరపాటువల్లనే, మతతత్వాన్ని నిర్మూలించాలనే వేగిరపాటువల్లను కాంగ్రెసు విభజనకు వొప్పుకున్నది. స్వాతంత్ర్యం కొనం విభజనకు అంగీకరించాల్సివచ్చినది ఇప్పుడు కాంగ్రెసుపైఆరోపణలు చేసినవారు ఈ సిద్ధాంతాలను అంగీకరించినవారే డాక్టర్ ముఖర్జీ, శ్రీ రాజగోపాలాచారి తెలిపారనే విషయం ప్రతివాడికీ తెలిసివున్నది జనసంఘము పార్టీస్థాపకుల

## గంటల పంచాంగం

ఖర సం॥ పుష్య శు॥ షష్ఠి
1952 సం॥ జనవరి 2 బుధవారం
బు॥ షష్ఠి రా 11-20 పూర్వా రా 4-59
వర్జ్యం ప 12-0 ల 1-38 కు
శు॥ సప్తమి జనవరి 3 గురువారం
గు॥ సప్తమి రా 10-24 ఉత్తా రా 4-51
వర్జ్యం ప 2-33 ల 4-8 కు

# ఆంధ్రపత్రిక

ఒకటి లేయిన యొడలెరింగిన కనకపు,
ఉత్రియను తన మనంబున కగు ఆ
కొరంటి మనోజ్ఞతకునికి కలాయుధము
పరమదర్శకతకుం కెంపు (మహాభారతము)

ఖర సం॥ పుష్య శు॥ షష్ఠి
బుధ వారం


## కొత్త పాత

కాలం అనంతమైన మహాప్రవాహం; ఈ అనంతవాహినిలో ఒక సంవత్సరం సమాప్తం కావడం, మరొక నూత్న సంవత్సరం ప్రాదుర్భవించడం శాంతి ప్రియులైన ప్రపంచ ప్రజలకు తీరని ఆశాభంగాన్ని కలిగించింది. నవ వైశాఖ సమితిలో సభ్యత్వం లభ్యంగాకపోవడం, పాశ్చాత్య అగ్రరాజ్యాలు ఇందుకు పాత్రధారణిలో ప్రతిఘటించడం శాంతి ప్రియులైన ప్రపంచ ప్రజలకు తీరని ఆశాభంగాన్ని కలిగించింది. నవ వైశాఖ సమితిలో సభ్యత్వం లభ్యమైతేనే ప్రపంచశాంతి సాధ్యం

ప్రపంచ పరిస్థితులు అస్థిరంగా, అస్తవ్యస్తంగా వున్న ఈ సమయంలో భారత దేశం బ్రహ్మాండమైన ఎన్నికల సంరంభంలో నిమగ్నమై వున్నది. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ క్రమబద్ధమైన ఆర్థిక, సాంఘికాభ్యుదయం సాధ్యంకాబట్టి, ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించవలసిన బాధ్యత ప్రతి పౌరుడిమీదా వున్నది. రేపు ఉదయంనుంచీ ఆయాప్రాంతాలలో ప్రారంభమవుతున్న ఎన్నికలలో ప్రతి పౌరుడూ కాంగ్రెస్‌నే గెలిపించి తన విధ్యుక్తాన్ని నిర్వర్తించి తీరుతాడనీ, తనకు లభ్యమైన కొత్త వోటింగు హక్కును సద్వినియోగం చేస్తాడనీ ఆశిస్తున్నాము.

కొత్త రాజ్యాంగంకింద, కొత్త ప్రజాస్వామ్య శకాన్ని ప్రారంభించి 'పాతకొత్తల సమిలకలయిక'ను సాధించడమే మన ముగాది సంకల్పం కావాలి.

## దేశంలో ఎన్నికల వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 31: అభ్యర్థులలో ఎవరో ఒకరు మరణించటం వల్ల, లేక అభ్యర్థులందరి నామినేషన్లు తోసివేయటంవల్ల, దేశమంతటిలోనూ మొత్తం 10 నియోజకవర్గాలలో ఎన్నికలు వాయిదా వేయబడినవి

మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో రెండేసి స్థానాలూ, మద్రాసు, పశ్చిమ బెంగాల్, బొంబాయి, మైసూర్‌లలో ఒక్కొక్క స్థానానికి అభ్యర్థి మరణంవల్ల వాయిదాపడినవి (మద్రాసు రాష్ట్రంలో కాకినాడ నియోజక స్థానంలో పెండెం వెంకట రత్నంగారి మరణంవల్ల ఎన్నికలు పి॥బరి 11 కు వాయిదాపడినవి)

ఒరిస్సా, భోపాల్‌లలోని రెండు స్థానాల్లో అభ్యర్థులందరి నామినేషన్లూ తిరస్కరింపబడినందున ఎన్నికలు వాయిదాపడినవి

## కొత్త సం॥లో 18 రాష్ట్రాల్లో ఎన్నికలు

కొత్త సం॥ ఆరంభంలో 8 రాష్ట్రాలనుంచి 9 కోట్ల 70 లక్షల మంది ప్రజలు వోటు చేయబోతున్నారు. జనవరి రెండు, మూడు వారాల్లో మరి 10 రాష్ట్రాలనుంచి 880 లక్షలమంది ప్రజలు వోటు చేస్తారు

మద్రాసు, మైసూర్‌లు జనవరి 2 నుంచీ, బొంబాయి, పశ్చిమ బెంగాల్, మధ్య భారత్‌లు జనవరి 8 నుంచీ, బీహార్, రాజస్థాన్‌లు జనవరి 4 నుంచీ అస్సాం జనవరి 5 నుంచీ వోటింగు చేయబోతున్నవి

జనవరి రెండు, మూడు వారాల్లో పాటియాలా తుర్పుపంజాబ్ సమాఖ్య, అజ్మీర్, భోపాల్, మణిపూర్, ఢిల్లీ, కచ్చి, సౌరష్ట్ర, కూర్గు, వింధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లు వోటింగు చేస్తవి.

## ట్రూమన్‌తో సంప్రదింపులకు చర్చిల్ ప్రయత్నాలు

సౌతాంప్టన్, డిసెంబరు 31 — బ్రిటిష్ ప్రధాని చర్చిల్ బిడేశాంగ మంత్రి ఈడెన్‌తో కలిసి, ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంప్రదించే నిమిత్తం నేడిక్కడినుంచి క్వీన్ మేరీ నౌకలో వాషింగ్టన్ బయలుదేరారు

బయలుదేరేముందు బ్రిటిష్ ప్రజలకు కొత్త సం॥ సందేశాన్ని ఇస్తూ చర్చిల్ ఈవిధంగా హెచ్చరించారు

"1952 లో తాను బలపడటం ద్వారా ప్రపంచశాంతికి దోహదం చేయటమే బ్రిటన్ ప్రధాన్యతత్వంగా ఉండాలి. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ మన పూర్వులు వందల కొద్దీ సం॥లు కష్టపడి మనకు సంపాదించి ఇచ్చినవే. బలహీనతను ఉపయోగించుకుని బలాన్ని చూపే పన్తాయించే విదేశ శక్తులు ఆ స్వేచ్ఛను అపహరించ ప్రయత్నిస్తున్నవి. కామన్వెల్తులూ, పాశ్చాత్యానికీ కేంద్రంగా ఉన్న మనం ఇతర స్వతంత్ర ప్రజలతో కలిసి మన జీవితపద్ధతినీ కాపాడుకోవాలి"

## బీహార్‌లో ఎన్నికల కొట్లాట

### 8 గురికి గాయాలు

పూర్ణియా, డిసెంబరు 31: ఇక్కడికి సమీపంలో ఉన్న యాపోలీలో కాంగ్రెసువాదులు, స్వతంత్ర అభ్యర్థి అనుచరులూ నిన్న దొమ్మీ జరిపారు. ఉభయపక్షాలలోనూ అరుగురు గాయపడ్డారు. అధికారులు వెంటనే పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి వచ్చారు

కాంగ్రెసు, పోలిస్టుపార్టీలవారికీ, కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలవారికీ, బీహార్ ప్రాంతాల్లో సంఘర్షణలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవి

కమ్యూనిస్టు నాయకుని విజ్ఞప్తి

కలకత్తా, డిసెంబరు 31: శాంతిని కాపాడటంలో పార్టీసభ్యులూ, పౌరులూ పూర్తిగా కృషి చేయాలని కాంగాల్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ముజఫర్ అహ్మద్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఎన్నికల కొట్లాటలను గురించి అతిశయోక్తులు ప్రచారంచేయబడుతున్నవనీ, ప్రజల్లో భీతావహం వ్యాపింపజేయాలన్న ఉద్దేశంతో ఇది జరుగుతున్నదనీ ఆయన హెచ్చరించారు

భీతావహంవల్ల ప్రజలు ఎన్నికల్లో పాల్గొనక పోవటం జరుగుతుందనీ, కాబట్టి శాంతిని కాపాడి ప్రజలంతా మీటింగులలో పాల్గొనేట్లు చేయాలనీ ఆయన విజ్ఞప్తిచేశారు.

పోలిస్టునాయకుని ఆరోపణ

లక్నో, డిసెంబర్ 31: "ఉత్తర ప్రదేశ్ అంతటా కాంగ్రెసు నాయకులు ప్రభుత్వోద్యోగులమీద తమ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తోడ్పడవలసిందని ఒత్తిడిచేస్తున్నట్లు పోలిస్టు పార్టీ కార్యాలయానికి వార్తలువస్తున్నవి. ప్రభుత్వానికి సంబంధించిన పరికరాలన్నీ కాంగ్రెసు ప్రచారానికి వినియోగించబడుతున్నవి. ఈ అక్రమాచారాలను అరికట్టకపోతే ఎన్నికలు ఒక ఫార్సుగా పరిణమించగలవు" అని ఉత్తర ప్రదేశ్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి రాజారాంశాస్త్రి నేడొక ప్రకటనలో హెచ్చరించారు

## కలకత్తా క్రికెట్ టెస్టు

కలకత్తా, జనవరి 1 ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టుపోటీలో ఇండియా జట్టు తొలిజట్ట టీ వేళకు 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేశారు. నేటి ఉదయం ఆట ప్రారంభమైన కొలదీ సీపటికే పి రాయ్ (42), ఉమ్రిగర్ (10), హజారే (2), అమర్‌నాథ్ (0) పరుగులకు అవుటు అయ్యారు. లంచివేళకు ఇండియా జట్టు 4 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేశారు. లంచి విరామసమయానంతరం కొలదీ సేపటికే పోర్టరు 144 పరుగులు ఉండిగా ముష్తాక్ 59 పరుగులకు అవుటు అయ్యాడు. ప్రస్తుతం ఫడ్కర్ 41, మంజ్రేకర్ 39 పరుగులతో బ్యాటింగు చేస్తున్నారు

ఆటముగింపు వేళకు ఇండియా జట్టు 6 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేశారు

నిన్న ఆటముగిసే వేళకుండుగా ఇంగ్లండుజట్టు మొదటి ఇన్నింగ్సులో 342 పరుగులకు అవుటు అయ్యారు

## మెల్‌బోర్న్ క్రికెట్ టెస్టు

మెల్బోర్న్, జనవరి 1: ఆస్ట్రేలియా, వెస్టుఇండీస్ జట్టులకు నిన్న ఇక్కడ నాలుగవ క్రికెట్ టెస్టు పోటీ ప్రారంభమైనది. వెస్టు ఇండీస్ జట్టు నిన్న ఆట ముగిసే వేళకు 272 పరుగులకు అవుటు అయ్యారు. హోల్ 108 పరుగులు చేశారు. ఆస్ట్రేలియాజట్టు నేటిఉదయం బ్యాటింగు ప్రారంభించి, ఆట ముగిసే వేళకు అరగంట ముందుగా 316 పరుగులకు అవుటు అయ్యారు. వెస్టుఇండీస్ కాలర్లలో ట్రిమ్ 13 ఓవర్లు, 3 మెయిడెన్-35 పరుగులకు 5 వికెట్లు తీసుకున్నారు

ఆ తరువాత వెస్టుఇండీస్ జట్టు రెండవ ఇన్నింగ్సు ప్రారంభించి ఆట ముగిసే వేళకు 2 వికెట్ల నష్టానికి 20 పరుగులు చేశారు.

## కొరియా యుద్ధ విరమణ

### చర్చలలో ప్రతిష్టంభన

యుద్ధ ఖైదీల విషయమై కమ్యూనిస్టుల కొత్త ప్రతిపాదన

పాన్‌ముంజాన్, జనవరి 1 యుద్ధ విరమణ సంధి పర్యవేక్షణ ఉపసంఘం తిరిగి ఈరోజున ఇక్కడ సమావేశమైనది. సంభాషణలలో ఏర్పడిన ప్రతిష్టంభన ఇంకా తొలగి పోలేదు. సమావేశం రేపటివరకు వాయిదా వేయబడినది

ఉభయపక్షాలవారు తమతమ అధీనంలోఉన్న యుద్ధ ఖైదీలనందరిని మార్చుకోవాలని కమ్యూనిస్టు ప్రతినిధులు నిన్నటి సమావేశంలో ప్రతిపాదించారు. అదృశ్యమైన 50,000 మంది సమితి సైనికులకు సంబంధించిన వివరాలు తెలియపరచడానికి మాత్రమే కమ్యూనిస్టులు అంగీకరించారని సమితి ప్రతినిధి అడ్మిరల్ లిబ్బీ నిన్న ప్రకటించారు

సమితి అధీనంలో ఉన్న 6,600 మంది కమ్యూనిస్టు యుద్ధఖైదీలు అస్వస్థత కారణంగా మృతి చెందినట్లు సమితి సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ రిడ్జివే నిన్న ప్రకటించారు.

## కొరియా యుద్ధ విరమణ సమస్య పరిశీలన

### సమితి ప్రత్యేక సమావేశం జరిపే సూచన

పారిస్, డిసెంబరు 31: పాన్‌ముంజాన్‌లో జరుగుతున్న కొరియా యుద్ధ విరమణ చాయాచారాలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో పశ్చిమరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరిపి, కొరియా సమస్యను పరిశీలించవలసి వస్తుందని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు నిశ్చయిస్తున్నారు. జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం వచ్చే వారంలో జరుగవచ్చు.

జనరల్ అసెంబ్లీ ఆరవ సమావేశం జనవరి 26వ తేదీని ముగియనున్నది. ఆ లోపలిగా ప్రస్తుతం పరిశీలనలోఉన్న సమస్యలపై చర్చకూడా ముగియకపోవచ్చు. ఈ పరిస్థితిలో కొరియా సంబంధి విషయాగ్రస్తమైన సమస్య పరిశీలనకు పూనుకోవడం సంధిపరంకాదని సమితి అధికారుల అభిప్రాయం.

జనవరి నెల లోగానే కనుక కొరియా యుద్ధవిరమణ సంధి జరిగినట్లయితే పాలస్తీనా విషయంలోకాక కొరియా దర్శించి అక్కడి పరిస్థితులకు పరిశీలించడానికి జనరల్ అసెంబ్లీ ఒక సంఘాన్ని నియమించవచ్చు. మేనెల లో కాని జూన్ నెలలో కాని న్యూయార్క్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి ఆ సంఘం తన నివేదిక సమర్పించవచ్చు.

## ఎస్ ఎస్. యల్. సి. అక్టోబరు పరీక్ష ఫలితాలు

మదరాసు, జనవరి 1. గత అక్టోబరులో జరిగిన ఎస్. ఎస్ యల్ సి పరీక్షాఫలితాలు పత్రికలలో ప్రకటించబడినవి. హాయిగా అయినవారి సర్టిఫికెట్టులు అభ్యర్థులకు పంపబడతాయని సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి ప్రకటించారు

కొలబిసవారు జనవరి 2 నుండి ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయంనుండి ఉత్తీర్ణతకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చునియు, అక్టోబరు పరీక్షలో తప్పి మార్చి పరీక్షకు హాజరు కావదలచిన వారు జనవరి 21లోగ దరఖాస్తులను ఎస్. ఎస్ యల్. సి. బోర్డు కార్యదర్శికి పంపుతే వచ్చునని కూడా వారి ప్రకటనలో వుంది

### 1952 మార్చి పరీక్ష

మదరాసు, డిసెంబరు 31: సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి ఈ క్రింది ప్రకటన చేశారు

"1951 అక్టోబరు ఎస్. ఎస్ యల్ సి, పరీక్షకు హాజరైన్న ప్రయివేటు అభ్యర్థులు పరీక్షకు హాజరైన అర్హతగలవారు (అంటే మార్చి పరీక్షలకు 6 సార్లు హాజరైనవారు కాకుండా కూడా) 1952 మార్చి పరీక్షకు తోడు కావదలచిన ఎడల పరీక్షకు రుసుమును 1952 జనవరి 3 నుండి జనవరి 21 లేదీ వరకు గవర్నమెంటు ట్రజరీలలో కాలించిదరఖాస్తులకు అనుపరుసుగు కాగితాలను చేర్చి 1952 జనవరి 28 లోగ సంపుటోలచ్చును మిగిలిన వివరాలు జనవరి 1 లేదీన జరుగబోవే గెజిటులో ప్రకటించబడతాయి

## గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు

మదరాసు, డిసెంబరు 31 జనవరి 9 లేదీన జరుగనున్నవని ప్రకటించబడిన టైపురైటింగ్ ప్రాక్టికల్ ఎగ్జామినేషనులు జనవరి 21 లేదీన ఆరవరోజు దినములలో జరుగునని గవర్నమెంటు పరీక్షల కమిషనర్ ప్రకటించారు. వివరాలు త్వరలో గెజెటులో ప్రకటించెదరని కూడా వారు తెలుపుతున్నారు

## కవున్సిల్ ఓటర్ల జాబితాల సవరణ

మదరాసు, జనవరి 1 కవున్సిల్ ఎన్నిక సందర్భమున పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఓటర్ల జాబితాలపై వచ్చిన అక్షేపణలను రివైజింగ్ అధికారి (మదరాసు కలెక్టరు) కలెక్టరు ఆఫీసులో జనవరి 5 లేదీన విచారణ చేస్తారు.

## కాంగ్రెసుకు నూటికి 65 స్థానాలు

(1-వ పేజీ తరువాయి)

ప్రచారం చేశారు శ్రీమతి దుర్గాబాయి గారితో పోటీలోకి రెడ్డి అయ్యరు గారు, రంగాపార్టీకి చెందిన కాకేశ్వరరావు, సూర్యప్రకాశరావు (ఫార్వర్డు బ్లాకు) పోటీపడుతున్నారు

రాష్ట్ర అసెంబ్లీ 70 స్థానాలకు 287 మంది పోటీచేస్తున్నారు. అందులో ముగ్గురు మంత్రులున్నారు. ఉదయగిరినుండి పోటీచేస్తున్న శ్రీ చెజవాడి గోపాలరెడ్డిగారిని ఓడించాలని కిసాన్ మజ్దూరు ప్రజాపార్టీ అభ్యర్థి కె ఆర్. చౌదరి సోషలిస్టు చిన్నారెడ్డిగార్లు ప్రయత్నిస్తూ వున్నారు. మంత్రులు ముగురూ వారివారి నియోజక వర్గాలలో తిరిగి ఎన్నికోబడుటకు తీవ్రంగా కృషిచేస్తూ వున్నారు. అనూరపురం నియోజక వర్గంనుండి శ్రీ కళా వెంకటరావు, కార్మికుల నియోజకవర్గంనుండి శ్రీ ఎ బి షెట్టిగారు పోటీ చేస్తూవున్నారు

జస్టిస్ పార్టీ నాయకుడు శ్రీ పి టి రాజన్ మధుర నియోజకవర్గం నుండి పోటీ చేస్తూవున్నారు. ఇక్కడ కాంగ్రెసు తిరువున టి చిదంబర భారతి, తిమిళనాడు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తికూడి అభ్యర్థులుగా వున్నారు

మధురలో పోలింగ్ ఏర్పాట్లను అజమాయిషీ చేసే నిమిత్తం ప్రధాన ఎన్నికోద్యోగి శ్రీ ఎస్ వెంకటేశ్వరన్ మధుర వెళ్ళారు. ఈ బ్యాలెట్ డైమైన ఎన్నికలకు చేసిన ఏర్పాట్లు తృప్తికరంగా వున్నట్లు ఎన్నికల అధికారులు అభిప్రాయపడుతున్నారు. బాలెటు పెట్టెలకు తిలకొట్టే వ్యవహారం గా వుంది. కొయ్యపెట్టెల బదులు అర్జంటు అర్జన్లు ఇచ్చారు. ఇవి రాష్ట్రంలోనికి బాలెటు పెట్టెలలో నూటికి పదిశాతం పదిహేనుకు మించదు. ఇవి పూర్తిగా లాంతరు ఎన్నికలు జరుగవలసి వచ్చినవి. వ్యాపారం వున్నచోటనే వాడతారు.

ఈ ఎన్నికల్లో శాంతి, భద్రతలకు కష్టకార్యం అవుతుందని అధికారులు అనుకోవటంలేదు. అయినా ఏలాంటి పరిస్థితులు ఎదుర్కొనగల బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి. దురదృష్టవశాత్ చెదురుగా చిక్కుబడ్డ సంఘటనలు ఎదుర్కొని పరిష్కరించి చేయటకు ఏర్పాట్లు చేయబడినవని ఒక ఉన్నత అధికారి అన్నాడు.

ఎన్నిక ప్రచారానికి సభలు జరుపుకొనుటకు అందరి అభ్యర్థులకు పూర్తిగా అవకాశం ఇవ్వబడిందని ఎన్నిక అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంలో ఎన్నిక అధికారులకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని కూడా వారన్నారు.

ఎన్నిక అధికారులు పోలింగు 60 శాతం 70% వరకు వుండవచ్చని అంచనా వేశారు. కొన్ని బూత్‌లలో పోలింగ్ సాయంత్రం 5 గంటలవరకు జరిగి వున్నదానా ఓటు చేయటకు వున్నందున పోలింగు రాత్రి 10-0 ల వరకు కూడా జరుగవచ్చని అనుకుంటున్నారు. సాయంత్రం 5-00 కాగానే పోలింగ్ కు కొంచెంసేపుఆగి పోలింగ్ కేంద్రములకు ఓటింగ్ చేయటకు వచ్చినవారికి గుర్తుగ ఒకచీటీ ఇవ్వాలని ప్రిసైడింగ్ ఆఫీసర్లకు వుత్తర్వు ఇచ్చారు

## హైద్రాబాద్ ఫలితాలు

హైద్రాబాద్, జనవరి 1: సంస్థాన అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మరి మూడు నియోజకవర్గాల ఫలితాలు నేడు ప్రకటింపబడినవి అందు రెండు కాంగ్రెసుకు ఒకటి పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంటుకు లభించినవి

### కమలాపురంలో కాంగ్రెసు విజయం

కమలాపూరు నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి చంద్రశేఖరపటేల్ గారు మరికొద్ది మహా మెజారిటీతో గెలిచారు. ఆయన ఏకైక పోటీదారు ప్రత్యర్థి శివలింగప్ప కొండగారికి ధరావతుకూడ దక్కలేదు. పటేల్ గారికి 14,455 వోట్లు, శివలింగప్ప గారికి 2,284 వోట్లు వచ్చాయి.

ఈ నియోజక వర్గంలోని మొత్తం వోటర్ల సంఖ్య 57,268 వోటు చేసిన వారు 16,689.

### పుల్మారిలో కాంగ్రెసు విజయము

హైదరాబాదు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు కు మరొకస్థానం లభించింది. పుల్మారి నియోజకవర్గం నుండి సంస్థాన అసెంబ్లీకి శ్రీ మాణిక్చంద్ కేశల్చంద్ పటేల్ (కాంగ్రెసు) ఎన్నికైనారు. అక్కడి పోలింగు వివరాలిచ్చి!

ఈ నియోజక వర్గంలోని మొత్తం వోటర్లు 41,497 మంది. ఇందులో వోటు చేసినవారు 11,599 మంది. మాణిక్చంద్ కేశల్చంద్ (కాం) 5,692 రుకాకాం లక్ష్మణ్ (స్వతంత్ర) 5,707 ఈ ఫలితం 31 న ప్రకటింపబడింది.

### పటోడా కాంగ్రెసు

పటోడా నియోజక వర్గంనుంచి సంస్థాన అసెంబ్లీకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రకన్‌లాల్ పటేలు ఎన్నికైనారు.

నియోజకవర్గం లోని మొత్తం వోటర్ల సంఖ్య 52,282 వోటు చేసిన వారు 18 346 మంది

| | |
|---|---|
| రకన్‌లాల్ పటేలు (కాం) | 7,714 |
| కాకిబాబ్ (స్వతంత్ర) | 4,949 |
| మొహిసీరాజ్ (స్వ) | 1,896 |
| మధుకరరావు (స్వ) | 1,777 |

స్వతంత్రులిద్దరూ ధరావతులు పోగొట్టుకున్నారు

### బీడ్‌లో ఫ్రంటు గెలుపు

బీడ్ నియోజక వర్గంలో పి డి ఫ్రంటు అభ్యర్థి శ్రీ పత్రావుకడంగారు కాంగ్రెసు అభ్యర్థి బాపూరావు కడంగారిని ఓడించారు. ఇక్కడ ఇంకా పరూ పోటీ చేయలేదు. ఫ్రంటు అభ్యర్థికి 10,452 వోట్లూ, కాంగ్రెసు అభ్యర్థికి 7,217 వోట్లూ వచ్చాయి

ఈ నియోజక వర్గంలో మొత్తం వోటర్ల సంఖ్య 48,842 వోటు చేసిన వారు 17,669

### ధరావత్తులు కోల్పోయిన అభ్యర్థులు

హైదరాబాదు, డిసెంబరు 31: ప్రస్తుతం హైదరాబాదు సంస్థానంలో జరుగుతున్న ఎన్నికలలో ఇంతవరకూ 20 మంది అభ్యర్థులు ధరావత్తులు కోలుపోయారు. అందులో 10 మంది స్వతంత్రులు, సోషలిస్టులు రి వోట్ల, పి డి ఫ్రంటువారు 2 వోట్ల, రామరాజ్య పరిషత్తువారు 2 వోట్ల, కాంగ్రెసువారు 1 వోట డిపాజిట్టు మొత్తాలు కోలుపోయినారు

### గద్వాలలో విజయోత్సవం

గద్వాల, డిసెంబర్ 29 గద్వాల అలంపూరు తాలూకాల సమష్టి నియోజకవర్గంనుండి సంస్థాన సభకు కాంగ్రెస్ పక్షాన పోటీ చేసిన శ్రీ పాగా పుల్లారెడ్డి, శ్రీ డా నాగన్న (రిజర్వు) గారలు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులను అత్యధిక మెజారిటీ వోట్లతో కోడించి గెలిచినారు

ఈరోజు మధ్యాహ్నం 12 గం॥ ఫలితాలు తెల్పగానే వారి వారి పుట్టినయిల్లు మంది ప్రజలు కాంగ్రెసు అభ్యర్థులకు అఖండ సుస్వాగతం ఇచ్చి ఊరేగింపు చేశారు. గంపలకొలది పూల దండలు వేశారు. పరిమధ్యమందలి పూర్ణ విగ్రహానికి కాంగ్రెసు చిహ్నాలు హారతి అర్చనలు సమర్పించారు. పూర్ణ విగ్రహాంతర్గత శ్రీ పుల్లారెడ్డి గారికి మిత్రులు భగవద్గీత గ్రంథం కానుక యిచ్చారు

## మధ్యప్రదేశ్

నాగపూర్, డిసెంబరు 31: మధ్యప్రదేశ్ రాష్ట్రసభ ఎన్నికల ఫలితాలలో మరి 8 స్థానాలు ఫలితాలు నేడు ప్రకటించబడ్డవి. ఇందులో ముగ్గురు స్వతంత్రులు, ఒక కె ఎం. పి. ప్రతినిధి, ఒక రామరాజ్య పరిషత్ అభ్యర్థి ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు గెలిచారు. దీనితో రాష్ట్రసభలో పార్టీల బలం ఈ విధంగా ఉన్నది. కాంగ్రెసు 28, సోషలిస్టు 1, కె ఎం పి 1, రామరాజ్య పరిషత్ 1, స్వతంత్రులు 7.

గెలిచిన అభ్యర్థుల్లో ఇద్దరు సంస్థానాధీశులు. జస్టిస్ పార్టీ నాయకుడు రాజా విజయ్ భూషణ్ సింగ్ (రాకా ప), కంకేర్ నుంచి మహారాజాధిరాజ్ భానుప్రకాశ్ దేవ్‌లు కాంగ్రెసు అభ్యర్థులకు ఓడించారు. కంకేర్ రిజర్వుడు సీటుకు రతన్‌సింగ్ (స్వ), జస్టిస్ పార్టీ నాయకుడు శోభా (కె ఎం. పి) ఎన్నిక అయినారు. చాంద్రా జిల్లా పురాణ మాంచి జాతీయ పత్రసంపాదకుడు శ్రీ ఎస్ పి. పి అభ్యర్థి జోషి ఎన్నిక అయ్యారు. ఈ స్థానాలకు పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థులు ఇతర పక్షాల అభ్యర్థులూ నోడి పోయారు. జనరల్ నియోజక వర్గంలో ఆర్. ఆర్ పి. అభ్యర్థికి 25,632 వోట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 15,242 వోట్లు వచ్చాయి. షెడ్యూల్డు జాతుల రిజర్వుడు నియోజక వర్గంలో కె ఎం. పి. కి 19,876 వోట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 11,678 వోట్లు వచ్చాయి. ఇద్దరు స్వతంత్రులు దిపాజిట్టు ప్రత్యర్థిని పోగొట్టుకున్నారు

### ఓరిస్సా

కటక్, డిసెంబరు 31 డిసెంబరు 20-వ తేదీన ప్రారంభమైన ఒరిస్సా రాష్ట్రసభ ఎన్నికల్లో నేడు రెండుస్థానాల ఫలితాలు ప్రకటించబడినవి నయాఘర్ నియోజకస్థానంలో నయఘర్ రాజా కృష్ణదత్త సింగ్ మూవధాతా (స్వ), కటక్ జిల్లాలోని బంకీనుంచి సోషలిస్టు అభ్యర్థి గోకులానంద్ ప్రహరాజ్ గెలిచారు. వారితో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయినారు

ఒరిస్సా రాష్ట్రసభలోని 140 స్థానాలకుగాను ఇప్పటికి 7 స్థానాల ఫలితాలు వచ్చినవి. మిగిలిన అయిదింటి లోనూ కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నిక అయినారు

## తిరువాన్కూరు-కొచ్చిన్

ట్రివేండ్రం, డిసెంబర్ 31 — తిరువాన్కూరు, కొచ్చిన్ రాష్ట్ర సభ ఎన్నికలలో నేడు తెలిసిన ఫలితాలను బట్టి ఒక కాంగ్రెస్ అభ్యర్థి, ఒక సోషలిస్టు, ఐక్యవామపక్ష అభ్యర్థులు ఇద్దరూ ఎన్నికఅయినారు. మొత్తం 108 స్థానాలలోనూ ఇప్పటికి 62 స్థానాలఫలితాలు తెలిసినవి. అందులో పార్టీలబలం— కాంగ్రెసు 30, ఐక్యవామపక్ష సంస్థ సమ్మేలన 18, స్వతంత్రులు 7, సోషలిస్టు 5, తిరువాన్కూరు తిమిళ కాంగ్రెసు 1, కొచ్చిన్ పార్టీ 1

చెంగనూర్ రిజర్వుస్థానానికి రామచంద్రదాస్ (కాం), జనరల్ స్థానానికి డా॥ శివరామన్ నాయర్ (సో) భారతీయులు జనరల్ స్థానానికి యమ్ ఎన్ గోవిందన్ నాయర్ (ఐక్యవామపక్షం), రిజర్వు స్థానానికి కుట్టప్పన్ (ఐక్యవామపక్షం) ఎన్నికైనారు

భారతీయులు ఓడిపోయిన కాంగ్రెసు అభ్యర్థులిద్దరూ ప్రస్తుతం రాష్ట్ర సభ్యులుగా ఉన్నవారే. గోవిందన్ నాయర్ అజ్ఞాతంగా ఉన్న కమ్యూనిస్టు.

## హైదరాబాదులో రెండవ రోజు పోలింగు

హైదరాబాదు, జనవరి 1: హైదరాబాదులో రెండవ నాటి పోలింగు నేడు 8-వ తేదీవాడు జరగబోతున్నది. అనాడు ఈ క్రింది 15 నియోజకవర్గాల్లో ఎన్నిక జరుగుతుంది

కల్వకుర్తి, లింగాలగూడెం, పూడూరు, నిలంగ, ఉమర్గా, మామిడిపల్లి, కంధార్, అదిలాబాద్, బోధన్, కెండ్, తుప్పలపురం, ములుగు, వల్గొండ

## నెహ్రూ సందేశం

(1-వ పేజీ తరువాయి)

జేయవలసి వుంటుందని సలహాఇచ్చారు. అయితే ఇదంతా జరగాలంటే దేశం పటిష్టంగా వుండాలి ఐకమత్యంతో పనిచేయాలి మత ప్రధాన వాదాలు, జాతి దురభిమాన వాదాలు నిర్మించగూడదు. ప్రజలంతా కలిసి, సాధించిన రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక స్వాతంత్ర్యానికి దారితీసేట్లు చూచుకోవాలి

70 సంవత్సరాలపాటు కష్టపడి కాంగ్రెసు దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాయించి ఇచ్చింది. ఇప్పుడు ఆ స్వాతంత్ర్యం అవ్యవస్థాయిపోకుండా చూచుకోవలసిన బాధ్యత గూడా ప్రజలమీద వుంది. ఇక ఆర్థిక స్వాతంత్ర్య సముపార్జన అంటారా, ప్రజలు ఇప్పుడు అందుకు సంసిద్ధులు కావాలి. ప్రజలు ముందు చేయవలసిన పనిఎంతో వుంది. రాజకీయ పక్షాలవారు ఎంతో సుంది అయినలేదని పూరిత్తి చేస్తున్న జాగ్రాలాలకు ప్రజలు లొంగడం ఎంతో శోచనీయం

అసలు స్వరాజ్యం అంటే ఏమిటి? స్వరాజ్యం అంటే రాజకీయమూ, ఆర్థిక సాంఘికము అయిన ఒకానొక క్రమాను సంధానం ఇందులో కులం అని, మతం అని విభజనలు అన్నవి ఏమీ పనికిరావు. అఖండ భారత్ నిర్మాణం చేస్తున్నారే, భారతీయ మతాన్ని గూర్చి డబ్బా జాయించే రకాలు ఇటువంటి జాయింపులవల్ల దేశం చాలా నష్టపడిపోయింది. జన సంఘం, హిందూమహాసభ మొదలైన పక్షాలు ఈ అఖండ భారత్ నిర్మాణంలో దేశంలో అనైక్యతను, విభజనాన్ని తెచ్చిపెడుతున్నాయి. ఆర్థిక కార్యక్రమం అంటూ ఏమీ లేకపోవటంతో ఇట్టి మతపరమైన రాజకీయవాదుల వల్ల దేశానికయ్యే నష్టాన్ని మీరంతా గమనించాలి.

దేశంలో ఈ ఎన్నికల నేపథ్యంగా ఎన్నో రాజకీయ పక్షాలు బయలుదేరి, జాగ్రాలాల మీద, జాగ్రాలాలు చేస్తున్నారు. ఈ జాగ్రాలాల్ని పట్టి బూటకాలని, బుడకలతో నేరూప మని నేను చెబుతున్నాను. కమ్యూనిస్టు కాంగ్రెస్ ముక్కలే సంస్థ అయితే కావచ్చుగాని,

పండిట్ నెహ్రూవద్ద సెలవు తీసుకుంటున్న ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజు, ప్రభృతులు.



విశాఖపట్నం విమానాశ్రయంవద్ద 28 వ తేదీ ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ నెహ్రూకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు వీడ్కోలిచ్చారు. మొదటికంటి తిరువులరావు, నీలం సంజీవరెడ్డి, పండిట్ నెహ్రూ, అల్లూరి సత్యనారాయణరాజు, యస్. వి. రంగన్నాయకులు, మూగంటి భాస్కరరావుగార్లు.

ఆంధ్రలో పర్యటించిన రెండు రోజుల్లోనూ పండిట్ నెహ్రూ 14 సభల్లో ఉపన్యసించారు. ప్రతిదఫా రైలు స్టేషన్‌నుంచి సభాస్థలికి ఇదేవిధంగా జేపు పూలమాలలతో నిండిపోతూవుండేది. సభాస్థలికి వస్తూ దారిలో తినను చూడవచ్చిన ప్రజలను పండిట్ నెహ్రూ ఈ పూదండలతో బహూకరిస్తూ వచ్చారు.



పండిట్ నెహ్రూ దర్శనం చేసుకోవడానికి ఎవరికీ అనువైన మార్గాన్ని వారు అనుసరించారు. రైలు ప్రక్కన నిలబడినవారు కొందరూ, రైలు పట్టాల ప్రక్కన వున్న సిగ్నల్ స్తంభాలను ఎక్కినవారు కొందరూ.



"మాకు ఆంధ్రరాష్ట్రం కావాలి" అని గుంటూరులో పండిట్ నెహ్రూ ప్రత్యేక రైలు ఆగినచోట ప్రదర్శనలు.



కాంగ్రెస్ అధ్యక్షుడు జేపులో నిలబడి ప్రదర్శనల పరిశీలిస్తున్నారు



పండిట్ నెహ్రూ పథిలకు ఆంధ్రమహిళలు వేలాదిగా హాజరైనారు. తాడేపల్లిగూడెం పథకు వచ్చిన మహిళలు.



విజయవాడలో పురవీధులవెంట సభాస్థలికి వెళ్తున్న కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి చూస్తున్న స్త్రీలు.

ఇంత నిర్విరామంగా కార్యక్రమాన్ని సాగిస్తున్నా 'సంతకం' కోరిన అనేక మందికి ఆటోగ్రాఫు పుస్తకాల్లో తన సంతకాలు పెట్టడానికి పండిట్ నెహ్రూ వ్యవధి చేసుకుంటూనే వచ్చారు.

# "భాషారాష్ట్రాల నిర్మాణం ద్వారా దేశఐక్యతనేగాక దేశాభివృద్ధిని కూడా సాధించవచ్చు"

## శ్రీ యస్. వి. రామమూర్తి అభిభాషణ

మదరాసు, జనవరి 1: భారతదేశంలో అనాదికాలంనుంచీ కూడ ప్రాదేశిక స్వాతంత్ర్యంతో ఏకత్వాన్ని సాధించడం, సాధించటానికి సంస్కృతి, జాతి ఉపాధేయులుగ వుంటూ వుండటం జరుగుతూవచ్చింది ఈ మధ్య జాతీయవాదమనే భావానికి విపరీతార్థాలుపుట్టి జాతీయ వ్యక్తిపేర ఈ వైవిధ్యాన్ని అదిమివేయటం ప్రారంభమైంది అందుకే అధికారంలోవున్న రాజకీయ వేత్తలంతా భాషాప్రయుక్త రాష్ట్రవిర్మాణం పనికి రాదంటున్నారు. కాని భాషను ఆధారంగా చేసుకొని జాతిని ఆధారంగాచేసుకొని దేశాన్ని రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకొనిరావటానికి ప్రయత్నించే పక్షంలో భారతదేశం ఐక్యతతోపాటు సౌభాగ్యం సంపదలతో విలసిల్లగలదు కుందని శ్రీ కొంతి వెంకటరామమూర్తి గారు నిన్న పాయింత్రం లక్ష్మీపురం యువజనసంఘంలో "1951-ఆ సైన" అనే విషయమై ప్రసంగిస్తూ అన్నారు

శ్రీ రామమూర్తిగారు ఉపన్యాసంలో ఇంకా ఇల్లా చెప్పారు "మనదేశంలో సమస్యలకు కొరతలేదు ఇతరదేశాలలో పుట్టినంతమంది లేక పోయినా వున్న కొద్దిమందినీ కూడా సరిగా ఉపయోగించు కొనుటలేదు గత కాలంనుండీ పరిపాలన అస్తవ్యస్తమై పోయిందనే భావం వ్యాప్తిలో వుంది గోల్వాలాకమిటి విచారణచేసి కారణాలను వివరించింది. నివారణ మార్గాలను సూచించింది. నిజాయితీ, సమర్థత గలవారిని మంత్రులుగ, సలహాదార్లుగ నియమించిన లోపం తీరుతుందని నా అభిప్రాయం పరిపాలనాసౌకర్యం గల కాక భారత ప్రజాస్వామ్య సిద్ధాంతాలను సక్రమంగా అమలు జరుపగలిగిన కాకు. పోరాటానికి పరిణతిచెందిన పరిపాలనకు వినియోగించటం పాత పాటూ యుద్ధాన్ని జయించటానికి, శాంతిని స్థాపించటానికి గానలుగిన సుగుణసంపద భిన్నంగా వుంటుంది"

"1951 లో ఆర్థికరంగంలో ఏర్పడినంత సైరాస్యం ఇంకా ఇతర రంగంలో ఏర్పడలేదు స్వాతంత్ర్యంతోపాటు సౌభాగ్యం వస్తుందనుకున్నాంకాని లేమి ఎక్కువ అయింది తగినంత పుష్టి లేకపోవటంవల్ల దేశం ఆర్థికంగా, సాంఘికంగా, నైతికంగా కుదించుకుపోతోంది దీనికి విరుగుడు ప్రకృతి ప్రసాదించిన సహజ సంపదను దుర్వినియోగం కాకుండా చూడటమే ఈ కారణాలే కాకు గోదావరి, కృష్ణా రిజర్వాయర్ల నిర్మాణం పట్ల శ్రద్ధను కలిగించాయి కనుక తిరిగి చూస్తే 1951లో నుంచి ప్రభుత్వం విశ్వాస పాత్రమైన ప్రభుత్వం లేక పోవటవల్ల తక్కువ వ్యయంతో ప్రజలకు ఎక్కువ లాభం ఇచ్చే స్కీములను బుట్టదాఖలు చేసి అధికారంలో వున్నవారికి అనుకూలమైన స్కీములను తీసుకొను యత్నం జరిగింది అమెరికన్, ఇంగ్లీషు ఇంజనీర్లచేపనుక్రమంగా పరిశీలించబడిన రామపాదసాగర్ ప్రాజక్టును రద్దుచేయ ప్రారంభించి వుండిన ఈ పాటికి సగం పూర్తి అయి వుండేది మరో రెండేళ్ళలో దక్షిణ భారతంలో ఆహార కొరతకలుగు కాకు మానుకు అయ్యేవి ఆహార సమస్య అంటే బియ్యం సమస్యే అంతకు మించి ఏమీ లేదు. బియ్యం ఉత్పత్తికి సంబంధించిన ఏ స్కీము అయినా దక్షిణాదికి నిరుపయోగం. దక్షిణాదిన బియ్యం కరువు తెచ్చి పెట్టుకున్నది అప్పుడప్పుడు వానలు కురుస్తుంటే కురిసిన దాన్ని జాగ్రత్త చేసుకోవాలి రామపాదసాగర్ కన్న తక్కువ ప్రయోజనము లాభించగల కోసీ, హీరాకుడ్ ప్రాజక్టులను ఎందుకు ప్రారంభించారో తెలియకున్న తన్నారు.

# మౌంట్‌బాటన్ దౌత్యం .... (81)

## అలెన్ కాంబెల్ జాన్సన్

# ఒకస్థితిలో హైద్రాబాద్ ప్రధానికి నైజాంకంటే రజ్వీయే ముఖ్యమైనాడు

లండన్, 28, జూన్, 1948, సోమవారం.

జూన్ 15 వ తేదీవాడు పని అయిపోగానే, లాయక్ అలీ హైద్రాబాదుకు బయలుదేరి వెళ్ళాడు వెళ్ళేప్పుడు తినతో ఇంతవరకు జరిగిన సమావేశాలకు భంగకరంగా విద్దంచేసు బడిన ఖరారు వ్యవహార పత్రాన్ని, దానికి ప్రతిపాదితాలైన అన్ని సవరణలను కూడా అయన పుచ్చుకుపోయాడు. మౌంట్‌బాటన్‌గూడా ఆయన్ను ఈ సందర్భంలో కలుసుకొని, ఈ ఒప్పందాన్ని అంగీకరిస్తే అంగీకరించదం, లేకపోతే అంగీకరించమని చెప్పడం, అంతేగాని మళ్లీ తిరిగివచ్చి వ్యవహారం పెట్టుకోవడం తగదు" అని ఎంత ఖచ్చితంగా చెప్పాలో, అంత ఖచ్చితంగాను చెప్పి మరీ పంపించాడు సాయంత్రం 7-30 కల్లా ఏదో ఒక సమాధానం రావాలని అంతా కనిపెట్టుకు కూర్చున్నారు గాని, అదివచ్చేటప్పటికి రాత్రి 9-40 అయింది ఈ వచ్చినప్రత్యుత్తరం అయినా ఒక విధంగా లేదు నైజాం తాను తనమంత్రిమండలితో సంప్రదించనిదే ఏ మాట చెప్పలేనని ఒక అశక్తతను వెల్లడించాడు అంటే ఈ పని అంతా జరిగి జవాబు రావాలి అంటే ఇంకోరోజు ఆలస్యమయి తీరుతుంది ఢిల్లీ ఆ ఆలస్యానికి అంగీకరించింది

16 వ తేదీ మధ్యాహ్నానికిగాని నైజాంయొక్క మంత్రి మండలి అభిప్రాయం ఒకటపడిందికాకు దాన్ని నైజాం ఆ మధ్యాహ్నమే మౌంట్‌బాటన్‌కు మౌంట్ బాటన్‌కు అందజేయించాడు భారత ప్రభుత్వం హైదరాబాదు సమస్యా పరిష్కారముఖంగా ప్రతిపాదించిన ఈ కొత్త ప్రతిపాదనలను అంగీకరించదగ్గని ఆయనకు ఆయన మంత్రిమండలి సిఫారసు చేసింది. అందుకు కాల్లు కారణాలనుగూడా ఆ ప్రభుత్వం రూపించింది ఆ కారణాలు ఎంతెంచిలిపిగా ఎంతఅసహ్యంగానూ వున్నాయంటే 'సంగతి సందర్భాలేమిటో చూచితీరవలసిందని' మౌంట్ బాటన్ మౌంట్‌బాటన్ హైదరాబాదుకు వెంటనే బయలుదేరి వెళ్లవలసిందని తొందరపెట్టాడు ఆరాత్రే మౌంట్‌బాటన్ హైదరాబాదువెళ్లాలి మౌంట్ బాటన్ వ్రాసి పంపిన ప్రత్యుత్తరాన్ని నైజాంకు స్వయంగా వినిపించి అర్థం చెప్పాలి

ఇండియా ప్రతిపాదనలకు నైజాం చూపిన అభ్యంతరాల్లో కల్లాముఖ్యమైంది తనచిత్తు ఖర్మాలాలనుంచి "సేనను ముందు తెలుపబోతున్న ప్రాంతపరిశీలనను పరించి" అన్నమాటలను తొలగించడాన్నిగూర్చింది. ఇది హైద్రాబాదులో రాజ్యాంగ పరిణామాన్ను ఏర్పాటు చేయడాన్ని గూర్చిన విషయం అయితే ఈ మాటలను ఖర్మాలనుంచి తొలగించడానికి ఢిల్లీలో నైజాం ప్రతినిధివర్గం ఎట్టి సంతోషము తెల్పకుండా అంగీకరించి వున్నారు అదీకాకయేనింగా ఆలోచించినా, ఈ మాటలను తొలగించినందువల్ల నైజాం కడిందనున్న లాభం ఏమిటోగూడా తెలియకుండా వుంది మరి తెండో మళ్ళీ నైజాం అధ్యంతరం, ఆర్థిక సమాధానానికి సంబంధించింది ఆ సమాధానం ఉత్తరం వ్రాసిఇచ్చి పుచ్చుకోవడంగా కాక, ఒక ఒప్పందం రూపంలో వుండటం మంచిదని నైజాం భావిస్తున్నాడు

17 వ తేదీ మధ్యాహ్నానికిగాని హైద్రాబాదునుంచి ఏమైంది మౌంట్‌బాటన్ తెలియజెప్పలేదు ఆ మధ్యాహ్నం 12 గంటలకు గా వుల్ను ఫోను మీద మౌంట్ బాటన్ పిలిచి "లాభంలేదు" అని రెండుమాటలతో మౌంట్‌బాటన్ వర్తమాన్ని తెలియజెప్పాడు ఆ సాయంత్రం నైజాం ఇంతవరకు ఎప్పుడుగాని, ఈ సమాలోచనల్లో తలఎత్తని మరో కొత్త చేదీని తెచ్చిపెట్టాడు అత్యవసర పరిస్థితి ఏర్పడిందే అనుకుందాం, అప్పుడు హైదరాబాదులో సైన్యాలను వుంచేహక్కు ఇండియాకు ఎక్కడనుంచి వస్తున్నదిగా అని ఆయన ప్రశ్నించాడు. సమాలోచనలు ఇంకా జరగడం తన అభిమతం అనికూడా నైజాం నిశ్చయం చేసాడు మౌంట్‌బాటన్ ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు సంగతి సందర్భాలన్నీ సమగ్రంగా తెలుస్తాయో అని నెహ్రూ, పి పి లు ఇద్దరు లేచిహడావుడిపడుండి, ఆయన రాగానే అంతా తెలుసుకొని, పత్రికా విలేఖరులగోష్ఠి ఒకటి జరిపి, నైజాంకు ఇండియాప్రభుత్వం అందజేసిన ప్రతిపాదనలను బహిర్గతం చేసారు

ఈ సమావేశంలో నెహ్రూ, ఈ ప్రతిపాదనలను నైజాం ఎప్పుడైనా అంగీకరించవచ్చు; అందుకు ఘలానా తేదీలోగా అని ఒక పరతును గూడా ఇండియాప్రభుత్వం విధించదు" అని ప్రకటించి ఉదారత్వాన్ని ప్రకటించుకొన్నారు మౌంట్‌బాటన్ మౌంట్ బాటన్‌తో చెప్పిన విషయాలను బట్టి చూస్తే, హైదరాబాదు రాయబాల ఈచివరి దశలో నైజాం కన్నారజ్వీ! లాయక్ అలీ ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చినట్లు కన్పిస్తుంది. నైజాంను చూచినాని ఏమీ చెప్పలేదని ఢిల్లీనుంచి హైదరాబాదు వెళ్లిన రోజున లాయక్ అలీ ముందు రజ్వీని కలుసుకొని, మూడుగంటలపేపు అతనితో సంప్రదించి మరీ నైజాంను చూడడానికి పోయినాడు ఇక ఇండియా హైదరాబాదుమీద ఆర్థికదిగ్బంధనానికి దిగిందని జడుసుకుంటూవున్న ప్రచారాన్ని గూడా మౌంట్‌బాటన్ ఒక పత్రికావిలేఖరుల సభలో ఖండించాడు ఇండియా ప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వాలుగాని, అట్టి దిగ్బంధనానికి ఎన్నడూ దిగలేదు ఒక లేక ఎద్దుటన్నా పొరపాట్లుంటక్కే, అది దిగకను జిల్లా అధికారులవల్ల అయినదేగాని, పైఅధికారులకు దాన్ని గూర్చి ఏమీ తెలియదు అని ఆయన ఖచ్చితంగా చెప్పాడు

హైదరాబాదు వ్యవహారాల్లో జూన్ 17 వ తేదీ వాటినుంచి అధికారికంగా జోక్యం పెట్టుకోవడం మౌంట్‌బాటన్ పనులుకొన్నారేగాని. వ్యక్తిగతంగా నైజాంకు పెద్ద ఉత్తరాన్ని ఒక దాన్ని వ్రాసి పంపి ఈసమస్యా పరిష్కారంపట్ల తనకున్న ఎంతటిఆరాటమును చెప్పగల్గాడు. [illegible] మౌంట్‌బాటన్ గూడా ఒక ఉత్తరాన్ని నైజాంకు వ్రాసి పంపించాడు ఈ ఇద్దరు గూడా తమ ఉత్తరాల్లో నైజాంను ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఇత్తిహాద్ ముతాదార్లకు భయపడి, సంస్థానం యోగక్షేమాలను బలి పెట్టవద్దని హెచ్చరించారు ఇత్తిహాదుల్ ముసిమీన్ ముతాదార్లు తమను ప్రాబల్యంగల విధంగా ఇండియాతో రాజకీయపరంగా ఇష్టంలేని తమ అభిలాషను ఎల్లాగూ బహిరంగంగానే అభివ్యక్తంచేస్తూ వస్తున్నారు. ఇందులో వారు దాపరికంఅంటూ గూడా ఏమీ పెట్టుకోలేదు ఇప్పుడు పరిస్థితి తాడుకు, రెండుకు దగ్గరగా వచ్చేసరికి నైజాం తన హుకుమ్మత్తును ఆరూఢం చేసుకోలేక పోయాడు ఈ ముతాముందు తనసత్తాను నిరూపించుకోలేక పోయాడు.

ఇంతవరకు హైదరాబాదు పరిస్థితిని సమీక్షించిన సమాలోచనలు ఇట్లా విఫలం అయిపోతూ వచ్చాయి అంటే, అందుకు కారణం అసలు మనుష్యులు ముఖ్యులు ఖిని కూట్లాడుకోగల పాపకాలం ఏర్పడక పోవడమేనని మౌంట్‌బాటన్ భావిస్తున్నారు. ఈ మంతివాలు పరిగ్గా పదకొండు నెలలు జరిగాయి ఈ పదకొండు నెలల్లో ఒక్కసారిగూడా నైజాం, ఇండియా ప్రభుత్వాయకులు ముఖ్యముఖిని కలుసుకోలేక పోయారు. నిజాంగనుక ఢిల్లీకివచ్చివుంటే, తాను మాధ్యస్థ్యం వహించి పనిచేసి తప్పకుండా ఒప్పందంఅంటూ ఒక దాన్ని తుదర్పుగల్గి వుండేవాడనన్న నమ్మకం అయనకు ఇప్పటికీవుంది అట్లా కాకపోతే, హైదరాబాదు రాయబార వర్గానికి రాయబారాలు నెరపడంలో సుస్థుడయిన ఇంగితం వుండివున్నా, ఒక దౌత్యాన్ని నెరపడంలో మౌంట్‌బాటన్‌కు వున్న శక్తి సామర్థ్యాలమీద నమ్మకం వుంచి వారు పనిచేసినా, ఈ రాయబారాలు ఇల్లా చెడి వుండేవి కావని కూడా ఆయన ఇప్పటికీ భావిస్తున్నారు.

# బ్రిటిష్ సేనాని హత్యకుప్రోద్బలం

(1 వ పేజీ తరువాయి)

సూయజ్ కాలువ ప్రాంతంలో పెలిఫోకా, తంతి తీగెలు త్రెంచడానికి ప్రయత్నిస్తున్న 40 మంది ఈజిప్షియనులను ఈజిప్షియన్ పోలీసులు అరెస్టు చేశారు

కెయిరోలోని ఫ్రోంటు క్లబ్ కార్యనిర్వాహక వర్గం నేటిరాత్రి క్లబ్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న బ్రిటిషు పౌరుడు పేజర్ ఫాబర్‌ను కాల్చివేయగా అపదనుండి తొలగించబడి కొంతకాలం వరకు ఇతర బ్రిటిషు పభ్యులు క్లబ్ కార్యకలాపాలలో పాల్గొనకూడదని కూడా కార్యనిర్వాహక వర్గం ఉత్తర్వు జారీచేసింది కొలది వారాలక్రితం హైదరాబాదు పోలీస్ క్లబ్ విషయంలో కూడా ఇట్టి చర్య జరపబడిన అయితే కెయిరోలోని గజరా ఫ్రోంటు క్లబ్ బ్రిటిష్ పభ్యులు మాత్రం ఇంకా అర్థచర్య వ్యవహారాలలో యథేచ్ఛగా పాల్గొంటున్నారు

### జనరల్ రాబర్ట్‌సన్ ప్రకటనపై ఈజిప్టు ప్రధాని వ్యాఖ్య

కెయిరో, జనవరి 1 "ఈజిప్టు బలాన్ని జలంలో నే ఎదుర్కొంటుం' దని ప్రధాన మంత్రి మహమ్మద్ మహ్మద్ రాత్రి పత్రికావిలేఖరులతో చెప్పారు సూయజ్ కాలువ ప్రాంతంలో సైన్యాలను నిలిపివుంచి, ఆ కాలువను తన అధికారంక్రింద ఉంచుకొనడానికి బ్రిటిష్ కృతనిశ్చయమై ఉన్నదని మధ్యప్రాచ్యంలోని బ్రిటిషు సైన్యాధిపతి జనరల్ సర్ బ్రయాన్ రాబర్ట్‌సన్ నిన్న ప్రకటించారు ఆయన ప్రకటనకు సమాధానంగా మహమ్మద్ పాషా ఇంకా ఇలా చెప్పారు. "జనరల్ రాబర్ట్‌సన్ అవిధంగా ప్రకటించి వంద మాత్రంచేత ఈజిప్టు నిశ్చయం మారదు

### బ్రిటిష్ సేనలకు సహాయ నిరాకరణ

### ఈజిప్టు ప్రభుత్వం కొత్తబిల్లు

కైరో, డిసెంబరు 30: బ్రిటిష్ సైన్యాలతో సహకరించేవారినిశిక్షించడానికి ఈజిప్టు ప్రభుత్వం ఈవారం ఒకబిల్లు తయారు చేసింది దీనిప్రకారం, ఈజిప్టులోని బ్రిటిషు సైన్యాలకు స్వదేశీయులెవరైనా ఆహారంగాని వసతిగాని సప్లయిచేసినా, లేక వారికి పనిపాటులు చెపి పెట్టినా అట్టి వారికి రెండేళ్లు బైదేళ్లు లోపు కారావాసము, పెయ్యిపౌండ్లకు మించకుండా జరిమానా విధించబడుతుంది.

# విశాల సిరియారాజ్య స్థాపనయత్నం

## పారిస్‌కు ఇరాక్ ప్రధాని రాకపై అభిజ్ఞవర్గాల వ్యాఖ్య

పారిస్, డిసెంబరు 31: ఇరాక్‌ను, సిరియాను కలిపి విశాల సిరియా రాజ్య నిర్మాణానికి ప్రోదిచేసే విషయంగా ఇరాక్ ప్రధాని నూరీసాయిద్ పారిస్‌కు రావడంలో వున్న అర్థంగా ఇక్కడి వ్యాఖ్యానాలు బలిపోయాయి.

తిక్కిన అరబ్బీ రాజ్యాలంటే ఇరాక్ సిరియాలు, ముఖ్యప్రాధాన్యత గల పథకంపట్ల ఒకమూదిరి ఆసక్తి వ్యక్తపరచడం వల్ల ఈ విశాలసిరియా పథకంలోని ప్రాముఖ్యాన్ని కూడుకొనివున్నది.

అయితే ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదా పరిష్కారం అయితేగాని, ఈ పథకం జయప్రదంకాదని నూరీసాయిద్ స్పష్టంగా భావిస్తున్నట్లు తెలుస్తున్నది అందువల్ల ఆయన ఇక్కడ ఈ తగాదాను గూర్చి గూడా పరిష్కారమార్గాలను గూర్చి ఏమేలో [illegible] జరపగలరని [illegible] టూన్నారు

పూజనీయులైన డా॥ గోస్వామీజీ

(కలకత్తా) స్వకీయములకు విచ్చేసిరి ప్రస్తుత మకాం పుడ్‌లాండ్స్, రాయపేట, మద్రాసు ఫోన్ 85808

డాక్టరు యోగాచార్య గోస్వామిజీ (అండాంతర ప్రత్యాతిగంవారు) తమకు యోగాభ్యాసములో గల అద్భుత ప్రావీణ్యమును మూడీ గవర్నరు జనరల్ శ్రీ సి రాజగోపాలాచారిగారు, బొంబాయి గవర్నరు శ్రీ మహారాజ్ సింగ్, పిందురాష్ట్రగవర్నరు ఇంకా అనేక పెద్దల ఎదుట ప్రదర్శించి మన్ననల పొందిరి. మరియు గోస్వామిజీ, చెమరు మూర్ఛ వక్షోజము, కయ, ఉబ్బసము మూర్ఛ, లోదవ్యాధి నత్తి జబ్బులను బాగుచేయుటలో మేధావి శ్రద్ధగల మీకుగల గ్రహదోష భారలనుండి గట్టాదా రక్షింపగలరు రు 0 8 0 స్టాంపుతో వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

సందర్శించు వేళలు: ఉ 8 30 నుండి 11 30; సా 5 నుండి 7-30 వరకు

*Head Quarters Address*
New Colony, Waltair R S



ది భారతలక్ష్మి బ్యాంకులిమిటెడ్

(స్థాపితం: 1929)

రిజిస్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం
సెంట్రల్ ఆఫీసు: మద్రాసు

సీజన్ డిపాజిట్లు

ప్రస్తుతము దిగువ నమోదుచేసిన వడ్డీరేట్లతో మూడు మొదలు ఆరు మాసముల వాయిదాపు డిపాజిట్లు అంగీకరింపబడుచున్నవి

(a) రు 5000/-వరకు 3½% p a
(b) రు 5000/-కు మించిన మొత్తములకు 3½% p a
(c) రు 25000/-కు మించిన మొత్తములకు 3¾% p a

ఆరుమాసములకు మించిన వాయిదా డిపాజిట్లకు పైన పుదహరించిన వడ్డీరేట్లపై 0-4-0% అదనపువడ్డీ యివ్వబడును. వివరములకు మా కార్యాలయములకు వ్రాయ ప్రార్థన

మద్రాసు, 27-12-51 } భోగి వేంకటరత్నం, మేనేజింగు డైరెక్టరు


— కావలెను —

ఒక యూరోపియన్ వ్యాపార సంస్థ తిరుపున వారి విశాఖపట్నం బ్రాంచికి మేనేజరు కావలెను. అనుభవము గలవారు మాత్రమే అర్హులు. నిర్వహణలోను అనుభవ ముండవలెను. వయస్సు 30 యేండ్లకు తక్కువ కాకుండరాదు. పూర్తి వివరములతోను యోగ్యతా పత్రముల నకళ్లతోను దరఖాస్తులను దిగువ అడ్రసుకు పంపండి. బాక్సు నం 5/2511 C/o ఆంధ్రపత్రిక మద్రాసు


అమృత ప్రాస

పవమానమాలు, మహాపాదిలు తిల పీడ, ధర్మవ్యాధులు మలబద్ధత, కీళ్ల నొప్పులు, వ రు ము నొ ప్పు లు కాళ్ల చేతులు మండుట, తిమ్మిరెలు మొదలగునవి హరించి, రక్తమును శుద్ధిచేసి, వృద్ధినొందించును. 30 రు రోజుకు 3/3/ వీ పి రు 0-14-0 లు

వైద్య భూషణుల సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసిన్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ 2
(ఆంధ్ర రాష్ట్రము)

Exide
ఎక్సైడ్ బ్యాటరీలు
కార్లకు ట్రక్కులకు, బస్సులకు

దక్షిణ ఇండియా సంపాదనముల కొరకు ఏజెంట్లు,
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు 2.
బ్రాంచీలు: బెంగుళూరు కోయంబత్తూరు సికింద్రాబాద్

కాసబిన్
ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు, దగ్గు, ప్రాణాంధదగ్గులకు మందిరినను, రొమ్ము పడిశము, న్యూమోనియా, కక్కు వాయిదగ్గు, పుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అపూర్వ చికిత్స

బెంగాల్ కెమికల్
కలకత్తా-బొంబాయి-కాన్పూర్

ఏజంట్లు: ఎల్ దేశాయ్ గుండర్ అండ్ కో,
41, బందరుబీధి, మద్రాసు


## రేడియో

### జనవరి 2 బుధవారం

#### విజయవాడ

ఉ॥ 7 తెలుగులో వా॥ 7-15 మద్రాసు (వి) వరి 7-30 మద్రాసు (ఎ) (వి) ఆ వరి 8 ఇంగ్లీషులో వా॥ 8 15 ప్రసార సమాప్తి

మ॥ 1 మద్రాసు (వి) వరి 1-30 మద్రాసు (ఎ) వరి 1 40 హిందీలో వా॥ 1 50 తెలుగులో వా॥ 2 ప్రసార సమాప్తి

సా॥ 4 చిత్రవాణి (వి) 4 30 ప్రసారసమాప్తి

సా॥ 5-30 అన్నపూర్ణ వీణ 5-40 నూతన వయస్కురాయుడు 6-10 స్థానిక ప్రకటనలు 6 20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6 30 గ్రామసుల కార్యక్రమం 7 తెలుగులో వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమం 7-30 సంగీత కచేరి 7 45 ఆరోగ్య సారద ప్రసంగం 8 తి శేషయ్య వయోలిన్ 8-30 ఎం వి రమణమూర్తి 9 ఇంగ్లీషులో వా॥ 9-15 శ్రోతల కోరిక పాటలు (వి) 9-30 ప్రసార సమాప్తి

#### మద్రాసు (ఎ)

ఉ॥ 7 వ్యాయామం 7 15 తమిళములో వా॥ 7 30 ఎం ఎ కరకాంతా వీణ 8 ఇంగ్లీషులో వా॥ 8-15 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కె కృష్ణమూర్తి వయోలిన్ 1 తమిళంలో మహిళావందరి 1-30 గీతమాలిక (వి) 1 40 హిందీలో వా॥ 1 50 పిండి సంగీతం (వి) 2 తమిళంలో వా॥ 2-10 మద్రాసు (వి) వరి 2-45 ప్రసార సమాప్తి

సా॥ 4 మద్రాసు (వి) వరి 4 30 పాశ్చాత్య సంగీతం (వి) వి ప్రసార సమాప్తి

సా॥ 5-30 వి కె వి రాజు దిల్రుబా 6 ఇంగ్లీషులో వా॥ 6-10 ఇంగ్లీషులో స్థానిక ప్రకటనలు 6-20 శారదా కచేరి 7 పిండి సంగీతం 7 15 తమిళంలో వా॥ 7-30 అంత నమ్మేశవం త్యాగరాజ అవుర్వ కీర్తనలు 7-45 తమిళ ప్రవచనం 8 దేవరనామ 8 15 సాంబమూర్తి వి నారాయణస్వామి 9 ఇంగ్లీషులో వా॥ 9-15 జి వి వరి లో సత్రక మండలం (ఇంగ్లీషు) 9 30 మద్రాసు (వి) వరి 10 30 ప్రసార సమాప్తి

#### మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఘంటసాల మద్రాస్యుర్ (వి) 7-30 మద్రాసు (ఎ) వరి 8-15 ప్రసార సమాప్తి

మ॥ 12 కార్నాటకం కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరి 1 గీతమాలిక (వి) 1-30 ఇంగ్లీషులో వా॥ 1-40 పిండి గీతాలు (వి) 1 50 తెలుగున వా॥ 2 వీణయ ధ్యానంపై గోటువాద్యం 2-15 భూమంగళం ఆర్ రాజలక్ష్మి 2-45 ప్రసార సమాప్తి

సా॥ 4 పుదుక్కోట్టాయి బాలసుబ్రహ్మణ్యం 4 30 మద్రాసు (ఎ) వరి 5 ప్రసార సమాప్తి

సా॥ 5 30 మద్రాసు (ఎ) వరి 6 20 సాయం సంగీతము (వి) 6-30 గ్రామసుల కార్యక్రమం 7 తెలుగులో వా॥ 7 15 గ్రామసుల కార్యక్రమం 7 30 మద్రాసు (ఎ) వరి 7-45 రవణా పొరగ్యాల రేవతి (ప్రసంగం) 8 పెన్నమాట (వరిక) 8 30 మద్రాసు (ఎ) వరి 9-30 పి ఆర్ రంగనాథన్ వేణువు 10 శాస్త్రీయ సంగీతం (వి) 10-30 ప్రసార సమాప్తి

#### హైదరాబాద్

ఉ॥ 7 తెలుగులో వా॥ 7-15 వేద కార్యక్రమము (తెలుగు హిందీ) 7-20 శాస్త్రీయ సంగీతం 7-50 రాజేశ్వరి (వి) 8 ఇంగ్లీషులో వా॥ 8-15 మారవరవి బార్డర్ 8 35 దాదా (వి) 8 45 మూమూర్ బేగ్ తుమ్రీ, ఘజల్ 9 ఉర్దూలో వా॥ 9-15 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కమలమాలా (వి) 12 50 మరాఠీలో వా॥ 1 పాటీ ఓ పాటీ (వి) 1-10 కథనం (వి) 1-30 ఇంగ్లీషులో 1-40 సంగీత సుధ (వి) 1-50 తెలుగులో వా॥ 2 ప్రసార సమాప్తి

సా॥ 5 30 అహోబిల్ 6 ఇంగ్లీషులో వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6 20 అంబాదాస్ 6 35 ఎర్ రాయబెట్ 6 40 గ్రామసీమ 7 తెలుగులో వా॥ 7-15 గ్రామసీమ 7 15 కార్యక్రమం 7-45 కన్నడంలో వా॥ 8 ఉర్దూలో వా॥ 8 15 ఇంగ్లీషులో ప్రసంగం 8 30 శాస్త్రీయ సంగీతం 9 ఇంగ్లీషులో వా॥ 9-15 హిందీలో వా॥ 9 30 అంజాన్ (వరిక) 10 మూమూర్ బేగ్ ఠుమ్రీ 10-15 ప్రసార సమాప్తి

### జనవరి 3 గురువారం

#### విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 మద్రాసు (వి) వరి 7-30 మద్రాసు వరి 8 ఇంగ్లీషున వా॥ 9 55 మంచి 13 వరకు కలకత్తా (తెలుగు) పెన్సు పోటీ రన్నింగ్ కామెంటరీ

మ॥ 1 మద్రాసు (వి) వరి 1-30 మద్రాసు (ఎ) వరి 1-40 హిందీలో వా॥ 1 50 తెలుగున వా॥ 2 మంచి 3 వరకు కలకత్తా (తెలుగు) పెన్సు పోటీ రన్నింగ్ కామెంటరీ 3 15 కలకత్తా (తెలుగు) పెన్సు పోటీ రన్నింగ్ కామెంటరీ 4 20 చిత్రవాణి (వి)

సా॥ 5-30 మాదిరికొండ కమలాదేవి 5-50 ఎస్ పీ రామారావు వీణ 6 10 స్థానిక ప్రకటనలు కాశాపరణము 6 20 గీతమంజరి (వి) కె ఎస్ వైగర్ 6-30 గ్రామసుల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి ఆయిలగదీక-అన్నవరి విశేషాలేమిటి? ప్రకటనలు దరఖాస్తులు కాశాపరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమము

#### మద్రాసు (ఎ)

ఉ॥ 7 వ్యాయామము 7 15 తమిళములో వా॥ 7 30 ఎం ఎ కరకాంతా వీణ 8 ఇంగ్లీషులో వా॥ 8-15 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కె కృష్ణమూర్తి వయోలిన్ 1 తమిళంలో మహిళావందరి 1-30 గీతమాలిక (వి) 1 40 హిందీలో వా॥ 1 50 పిండి సంగీతం (వి) 2 తమిళంలో వా॥ 2-10 మద్రాసు (వి) వరి 2-45 ప్రసార సమాప్తి

సా॥ 4 మద్రాసు (వి) వరి 4 30 పాశ్చాత్య సంగీతం (వి) వి ప్రసార సమాప్తి

సా॥ 5-30 వి కె వి రాజు దిల్రుబా 6 ఇంగ్లీషులో వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6 20 అంబాదాస్ 6 35 ఎర్ రాయబెట్ 6 40 గ్రామసీమ 7 తెలుగులో వా॥ 7-15 గ్రామసీమ 7 15 కార్యక్రమం 7-45 కన్నడంలో వా॥ 8 ఉర్దూలో వా॥ 8 15 ఇంగ్లీషులో ప్రసంగం 8 30 శాస్త్రీయ సంగీతం 9 ఇంగ్లీషులో వా॥ 9-15 హిందీలో వా॥ 9 30 అంజాన్ (వరిక) 10 మూమూర్ బేగ్ ఠుమ్రీ 10-15 ప్రసార సమాప్తి

## క్రీడారంగం

### నేషనల్ లాన్ టెన్నిస్

కలకత్తా, డిసెంబరు 30 నేడిక్కడ జరిగిన నేషనల్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు పురుషుల సింగిల్స్ ఫైనలులో 18 సంవత్సరాల వయస్సు కలిగిన మిస్ ఊర్మిళాధేవి 6-0, 4-6, 7-5 స్కోర్లతో మిస్ ఎల్ ఫుడీ బ్రిడ్జిని ఓడించినది

మెన్స్ డబుల్స్ ఫైనల్‌లో సుమంత్ మిశ్రా, నరేంద్రనాథ్‌లు 6-1, 6-8, 6-3 స్కోర్లతో జిరోక్‌లోస్, భరేమకుమార్ లను ఓడించారు మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో ఇప్తికార్ అహ్మద్, మిస్ కార్గిల్‌లు 6-1, 6-4 స్కోర్లతో సుమంత్ మిశ్రా, మిస్ ఫెథర్‌లను ఓడించారు

### ఇంటర్ యూనివర్సిటీ ఎథిలిటిక్ మీట్

బెంగుళూరు, డిసెంబరు 30 అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ ఎథిలిటిక్ మీట్ నేడిక్కడి సమాప్తమైనది ఈ పోటీలలో పంజాబ్ విశ్వవిద్యాలయం జట్టు గెలుపొందినది మైసూరు రాజ ప్రముఖుడు కె సేటర్ ట్రోఫీయా ట్రోఫీని పంజాబ్ జట్టుకు బహూకరించారు ఈ ఛాంపియన్‌షిప్పు 1940-41 లో ప్రారంభించబడిన తరువాతి పంజాబ్ విశ్వవిద్యాలయం ఇంతవరకు ఏడు పర్యాయాలు ఈ ట్రోఫీని గెలిచినది

ఆయా విశ్వవిద్యాలయాల ఫైనల్ బలాబలాలు ఇవి - పంజాబ్ 67 పాయింట్లు మైసూరు 48, సింహళం 36, ముద్రాసు 11, బొంబాయి 9, పాట్నా 7, గుజరాత్ 6, పూనా 6, రాజపుతానా 5, నాగపూరు 1

పురుషుల - బొంబాయి 81 పాయింట్లు పంజాబ్ 18, కర్నాటక 17, సింహళం 16, మైసూరు 5, నాగపూరు 8

పోటీ ఫైనల్స్ ఫలితాలు ఇవి -

100 మీటర్లు- 1 ఆర్ ఫలిప్‌ఫా (మైసూరు) 2, స్థలికాంతి ఘోష్ (పాట్నా) 3 ఆర్ రాబిన్ (బొంబాయి) హైజం- 11 సెకండ్లు జావెలిన్ థ్రో- 1. టి. ఎస్ బీమా (గుజరాత్) 2 స్వరణ్ సింగ్ (పంజాబ్) 3 చమన్‌లాల్ (పంజాబ్) దూరం-158 అడుగుల 11 అంగుళాలు

200 మీటర్లు 1 కె ఫలిప్‌ఫా (మైసూరు) 2 స్థలికాంతి ఘోష్ (పాట్నా) 3 ఆర్ టోబిన్ (బొంబాయి) హైజం 22 6 సెకండ్లు 110 మీటర్స్ హార్డిల్స్- 1 ఎల్ కదిర గమల్ (సింహళం) 2 మూల్చాంద్ హారన్‌హా (మైసూరు) 3 కె రుద్రా

(మైసూరు) హైజం- 16 సెకండ్లు హాక్, స్టెప్ అండ్ జంప్- 1 భాల కిషన్ సింగ్ (పంజాబు) 2 ఆర్ ఎం ముత్తయ్యా (మైసూరు) 3 దర్శన్ సింగు (పంజాబ్) దూరం- 45 అడుగుల 6½ అంగుళాలు

డిస్కస్ థ్రో—1 రవీంద్రనాథ్ (సింహళం) 2 రణధీర్ సింగు (పంజాబ్) 3 కళ్యాణ్ సింగ్ (రాజపుతాన) దూరం 160 అడుగుల 6 అంగుళాలు షాట్ పుట్- 1 టి ఎస్ బీమా (మైసూరు) 2 కె ఆర్ ఇస్సాక్ (మైసూరు) తుపైరత్నం (సింహళం) ఎత్తు-11 అడుగుల 11 అంగుళాలు 4×400 మీటర్స్ రిలే 1 పంజాబ్ 2 సింహళం 3 బొంబాయి హైజం 8 నిముషాల 32 4 సెకండ్లు 1500 మీటర్లు- 1 లక్ష్మణ్ రావ్ జగ్‌తప్ (మైసూరు) 2 సోహన్‌సింగ్ (పంజాబు) 3 ఇ అహ్మద్ (పాట్నా) హైజం 4 నిముషాల 19 4 సెకండ్లు

### ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్

చిదంబరం, డిసెంబరు 30 మైసూరు విశ్వవిద్యాలయం జట్టు నేటి సాయంకాలం అన్నామలై విశ్వవిద్యాలయం జట్టును ఒక ఇన్నింగ్సు 256 పరుగులతో ఓడించి, ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టూర్నమెంటు దక్షిణ ప్రాంతపు ఫైనల్‌లో ప్రవేశించినది. ప్రస్తుతం పూనాలో బొంబాయి, పూనాలకు జరుగుతున్న సెమిఫైనల్ పోటీలో గెలుపొందే జట్టుతో దక్షిణ ప్రాంతపు ఫైనల్‌లో మైసూరు పోటీచేస్తుంది ఫైనల్ జనవరి 4, 5, 6 తేదులలో ఇక్కడ జరుగుతుంది స్కోరు వివరాలు- మైసూరు 422 అన్నామలై 118, 68

### ఢిల్లీ విశ్వవిద్యాలయం గెలుపు

అలహాబాదు, డిసెంబర్ 30 ఇక్కడ జరుగుతున్న నార్త్ జోన్ ఇంటర్ వారి, టీ క్రికెట్ టూర్నమెంట్ ఆటలో ఢిల్లీ విశ్వవిద్యాలయం జట్టు ఈరోజున కలకత్తా జట్టును వోడించారు స్కోర్లు కలకత్తా 128, 179 ఢిల్లీ 802, వికెట్ నష్టం లేకుండా 2

### మైసూరు ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫైనల్

మైసూరు, డిసెంబర్ 30 ఈరోజున ఇక్కడ జరిగిన అఖిలిండియా ఫుట్‌బాల్ టూర్నమెంట్ ఫైనల్‌లో హంటర్స్ కప్ జట్టు ఒక్క గోలుతో బెంగుళూరు టెన్నిస్ జట్టును వోడించారు

### హైదరాబాదు బాడ్మింటన్

హైదరాబాదు, డిసెంబర్ 30 ఇక్కడ జరుగుతున్న మెన్స్ సింగిల్స్ పోటీలలో బొంబాయి ప్రతినిధి పర్కర్ ఈరోజున హైదరాబాదు ఛాంపియన్ దస్తగీర్ ను 15-7, 15-8 స్కోర్లతో వోడించి, ఫైనల్‌లో ప్రవేశించాడు పురుషుల సింగిల్స్ మెన్ ఫైనల్స్‌లో మిస్ టీ, మిస్ సమీమ్‌ను, మిస్టర్ దీక్షిత్, మిస్టర్ ఖుదోను ఓడించారు

### ప్రపంచ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటు

కలకత్తా, డిసెంబరు 30: బొంబాయిలో ఫిబ్రవరి 1 వ తేదీనుండి జరిగే ప్రపంచ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటులో పాల్గొనే ఇండియా టెన్నిస్ జట్టుకు ముద్రాసు ప్రతినిధి శ్రీ విశ్వనాథన్, పుమన్స్ జట్టుకు మిస్టర్ విజయరాజగోపాలన్ నాయకులుగా నియమింపబడ్డారు

మెన్స్ జట్టు-టి తిరుపెంగడం, కళ్యాణ్ జయంత్, రణధీర్ ధండారి, వి శివరామన్, జయంత్ షే

వుమెన్స్ జట్టు-మిస్ ఎస్ కుల్దా, మిస్టర్ గూన్ నాథ్ వాలా, మిస్టర్ విజయరాజగోపాలన్, మిస్ ఎ కుర్మిణి.

## విశాఖనౌకానిర్మాణశాల

### ఈనెల మధ్యనుంచీ ప్రభుత్వ అధ్వర్యం

ఢిల్లీ, డిసెంబర్ 31 జనవరి మధ్యలో విశాఖపట్నంలోని నౌకా నిర్మాణశాలను సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ వద్దనుంచి ఇండియా ప్రభుత్వము స్వాధీనపరచు కొనగలదని వేడుడిల్లో అధికారిత్యా ప్రకటించబడింది ఈ నౌకా నిర్మాణశాల పంపిణీలో ఇండియా గవర్నమెంటుకు మూడింట రెండు వంతుల వాటా యున్నూ, సింధియా కంపెనీకి మూడింట ఒక వంతు వాటాయున్ను ఉండును మొత్తం మీద రెండింపబడిన మూలధనము రూ 4 కోట్లు గా ఉంటుంది కాని నిర్మరమైన మొత్తం ఎంతో గవర్నమెంటు నియమించిన కమిటీ నిర్ణయిస్తుంది ప్రస్తుత నౌకానిర్మాణశాలయొక్క ఆస్తిఅప్పుల కిమ్మతును యీ కమిటీ లెక్కకట్టగలదు. ఈ కమిటీ నివేదిక త్వరలో కే ప్రకటింపబడును ఈ నౌకానిర్మాణశాల వ్యవహార నిర్వహణంలో సాంకేతిక విషయములలో పలహాలను యిస్తూండుడానికి ఒక ఫ్రెంచి నౌకానిర్మాణ ప్రవీణుల కంపెనీతో ప్రస్తుతము ఇండియా గవర్నమెంటు సంప్రతింపులను జరిపిస్తోంది ఈ నౌకానిర్మాణ సంస్థలో ఆ ఫ్రెంచి కంపెనీకి కొన్ని వాటాలు కూడా ఉండవచ్చు ఈ ఫ్రెంచి కంపెనీ యంత్రసామగ్రులను సప్లయిచేసి వాటికి మరమ్మతు కు తగిన వాటాలు తీసికోవడంలోచింది కనక దు యిద్దవలంచుకోలేదు యంత్రసామగ్రులు విదేశాలనుండి సప్లయికావడం కష్టంగనుక, యీ ఫ్రెంచి కంపెనీ యీ విధంగా యీ నౌకానిర్మాణశాలాభివృద్ధికి తోడ్పడగలదు

## బ్రిటన్ ఈజిప్టుల వివాద

### పరిష్కారవిధానంపై ట్రూమన్ చర్చిల్ సంప్రతింపులు

వాషింగ్టన్, డిసెంబర్ 30 బ్రిటన్ కు ఈజిప్టుకుమధ్య వివాదము పరిష్కరించేందుకు అమెరికా ఒక ప్రతిపాదన చేసిందనీ, ఈ ప్రతిపాదనలనుగురించి బ్రిటిషుప్రధాని విన్‌స్టన్ చర్చిల్ అధ్యక్షుడు ట్రూమన్‌తో చర్చించగలడనీ తెలుస్తున్నది,

అమెరికా చేసిన ప్రతిపాదనలోని ముఖ్యాంశాలిని -

ఒకటి, ఈజిప్టురాజును నూదాన్ రాజుగాకూడా బ్రిటిషు ప్రభుత్వం గుర్తించాలి

రెండు, నూదాన్ ఈజిప్టుతో చేరాలా వద్దా అనే విషయమై జనవాక్య నిర్ధారణ జరిపించాలి

మూడు, ఈజిప్టురాజును బ్రిటిష్ నూదాన్ రాజుగాకూడా గుర్తిస్తున్నది గనుక అందుకు ప్రతిఫలంగా ఈజిప్టు మధ్య ప్రాచ్యరక్షణ పథకంలో చేరడానికి అంగీకరించాలి

కీల్డ్‌మార్షల్ లార్డు మాంట్‌గోమరీ మధ్యప్రాచ్య సర్వసేనానిగా నియమింపబడిచ్చునని వదంతులను పురస్కరించుకొని ఈజిప్టు రాజకీయ విదేశాంగమంత్రి నేడిచ్చిందగా వ్యాఖ్యానించారు; ఈ జిప్టన్లకు మాంట్‌గోమరీ వచ్చినా, రాజకర్తు వచ్చినా రెండు ఒకటే ఈజిప్టు నుంచి బ్రిటిష్ వాళ్ళంతా తరలిపోవటం ఒక్కటే మార్గ కావలసింది

### చర్చిల్‌తో మౌంట్‌బాటెన్ సమావేశం

లండన్, డిసెంబరు 31: అడ్మిరల్ లార్డు లూయీ మౌంట్‌బాటెన్ గత రాత్రి బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ఆహ్వానంపై ఆయనతో "స్వీట్ పీ" కాకలో భోజనం చేశారు చర్చిల్ మరకలుసుకోవడానికి గాను ఆయన ప్రత్యేకంగా హాంగ్ కాంగ్ నుండి ఇక్కడికి వచ్చారు

లార్డు మౌంట్‌బాటెన్ మలయాలో పర్యాధిపతిగా నియుక్తుడు కావచ్చునని వదంతులు ఉన్నవి

## సింహళంలో భారతీయ ప్రభుత్వోద్యోగుల దుస్థితి

కొలంబో, డిసెంబరు 30: సింహళ ప్రభుత్వోద్యోగులలో ఇప్పటివరకూ శాశ్వతిక పౌరసత్వపు సర్టిఫికెట్లు పొందు వుండనటువంటి భారతీయ పౌరులుగాని పాకిస్తాన్ పౌరులుగాని ఎవరన్నా వుంటే, అలాంటివారంతా తామే పౌరసత్వానికి అర్హులమని రిజిస్ట్రేషన్ కమీషనరు ద్వారా నిరూపించుకొనవలసి, అట్టి నిరూపణ లేనిచో ఎవరికిగాని సర్టిఫికెట్లు వాటంతటవి ఇవ్వబడవనీ, తెలియచేస్తూ, సింహళ ప్రభుత్వ విభాగాంగాలు వ్యవహారాలు ప్రభుత్వోద్యోగులకు ఉత్తరాలు వ్రాసింది దీనికితోడు, ఫలానా లేదీలోగా సర్టిఫికెట్లు దాఖలు చేస్తే తప్ప ఉద్యోగాలనుంచి ఇట్టి వారి పందిరిన్ని బర్తరఫు చేయటం అవుతుందని గవర్నమెంటు డిపార్టుమెంటుల అధిపతులు ఉద్యోగస్థులకు అంత్య పందేశాలు జారీచేశారట ఇది ఇలా వుండగా, మరోమూల రెజిస్ట్రేషన్ కమీషనరు ఈ నిరూపణలు ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నాడనీ, అట్టి కేసులు ఎవరన్నవారికి అందితే అవసర వారికి గానే చూస్తాను గాని, ప్రభుత్వోద్యోగులకంటూ ప్రత్యేకత తాను చూపేదిలేదని ఆయన సమాధానమిస్తున్నట్లున్నూ తెలుస్తున్నది ఇందువల్ల ప్రభుత్వోద్యోగులలో విదేశీయులైన వారంతా ఏమీతోచక తమ ఉద్యోగాలు ఊడిపోతాయేమో అని హడలిపోతున్నారు

## వ్యక్తిస్వాతంత్ర్యవాదాన్యం

### శ్రీ రాధాకృష్ణన్ ప్రసంగం

కలకత్తా, డిసెంబరు 30 రష్యాలోని భారతీయ రాయబారి డా॥ఎస్ రాధాకృష్ణన్ ఈరోజు జాదవ్‌పూర్ ఇంజనీరింగు కాలేజి స్నాతకోత్సవ సందర్భాన ఉపన్యసిస్తూ "ప్రపంచంలో నుంచి అనేక ఏర్పాటే ఖండాలు స్వాతంత్ర్యానికి స్వాతంత్ర్యమే మూలాధారం సర్వమైన శుభాభివృద్ధికి స్వాతంత్ర్యమే సృష్టికర్త ఎవరికి వచ్చిన రీతిగా వారు ఆలోచించడానికి, భగవదారాధనచేసుకోడానికి జీవితం గడుపుకోడానికి అవకాశం ఉండాలి స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని చంపడం సమాజాన్ని బానిసగా చెయ్యడమే అవుతుంది అన్నారు

"ప్రతివ్యక్తి తన వృత్తి ఎట్టిదైనా సరే, తనమటుకు తాను మానవ దృక్పథాన్ని అలవర్చుకోడానికి ప్రయత్నించాలి ప్రజల జీవితి ప్రమాణం అభివృద్ధి చెందాలంటే, దేశంలో సాంకేతిక నిపుణులసంఖ్య వృద్ధి కావాలి ప్రజల యొక్క ప్రాథమిక జీవితావసరాలను ఎంతవరకు తీర్చగలిగింది అన్న దాన్ని బట్టే ప్రభుత్వంయొక్క మంచి చెడ్డలను నిర్ణయించవలసి వుంటుంది ప్రపంచం తీవ్రమైన పరిణామదశలో వుంది, ప్రజలు, ఇప్పుడు వున్న పరిస్థితులతో సంతృప్తిపడి వూరుకుంటామనుకోవడం భ్రమ పండిట్ నెహ్రూ రాజేంద్రబాబువంటి విజ్ఞులైన మనవాయకులు ప్రజల సమస్యలను తీర్చుగానే పరిష్కరించడానికి పూనుకోగలరని ఆశిస్తున్నాను.

## రాష్ట్ర, మతతత్వాలు దేశ అభివృద్ధికి పరమ శత్రువులు

### కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ ఉద్ఘాటన

కిల్పూరి, డిసెంబరు 30: "భారత మహాజనులు 85 కోట్లమంది ఎవరి మతిమును వారు అనుసరిస్తూ వికమత్కారంతో నిర్మాణ కార్యక్రమమును సాగిస్తే భారతదేశము అనతి కాలంలో మహత్తర మయిన దేశము, సంపదలో తులదూగుతున్న దేశం అవుతుంది" అని కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు పండిత నెహ్రూ యిర్పుట మహాసభలో ఉపన్యసిస్తూ అన్నారు

ఆసామాలో పర్యటించడానికి పండిత నెహ్రూ అపరాహ్నం 2-45 కు ఇక్కడికి 15 మైళ్ళ దూరమునవున్న కుమ్రిగ్రామ్ విమానాశ్రయంలో దిగినప్పుడు తేయాకుతోటల కూలీలు, గ్రామస్థులు 50 వేల మంది జయజయ ధ్వానాలు చేస్తూ వారికి సుస్వాగతి మిచ్చారు. వెల్లువవలె వస్తున్న జన సమూహము మహోత్సాహపు మీదికి తోసుకువెళ్ళకుండా కాంగ్రెసు వాలంటీర్లు అతి కష్టంతో వెనుకకు నెట్టివేశారు

దేశమునందలి యూరపీయులందరి ఏకం చేయగలపస్థ ఒక్క కాంగ్రెసేనని చెప్పుతూ పండిత నెహ్రూ ఇలా అన్నారు: "భారత కమ్యూనిస్టుపార్టీ ఆశలు మొండుగా చూపుతున్నది కాని దానికి ఒక నిశ్చితమయిన కార్యక్రమము లేదు అదూయకులను జనసామాన్యాన్ని అది విచ్ఛిన్నం చేస్తున్నది"

తివసు స్వాగతి విశ్వవిద్యానికి గ్రామస్థులు విరిగ్రంచిన 12 ద్వారాలనుండా పండితుడు కాకుండా మీద పల్లారు బల్ల కటుపాటి పిల్పార్ లోనికి ప్రవేశించారు బల్లకట్టుపద్ద 25 వేలమంది వారికి స్వాగతమిచ్చారు తరువాత వారు యిర్పుటకి 45 మైళ్ల దూరమునవున్న కరింగంజి వెళ్లారు.

### రాష్ట్రతత్వము, మతతత్వము పరమ శత్రువులు

డిబ్రుఘర్, డిసెంబరు 30: పంథుచిత రాష్ట్రతత్వము, మతతత్వము భారత దేశాభివృద్ధికి పరమ శత్రువులని పండితనెహ్రూగారు నేడిచ్చట 20 వేలపైగా జనము సమావేశమైవున్న సభలో ఉపన్యసిస్తూ చెప్పారు

కొన్ని రాష్ట్రాల్లో స్వార్థపరులు ప్రజలలో అశాంతి వ్యాపింపజేస్తున్నందుకు పండితుడు పంతాపం వెలిబుచ్చి ఇలా అన్నారు: "అన్ని మతాలవారియెడల సమానభావం చూపు సర్వసంప్రదాయాన్ని భారత దేశం ఆశ్రయించి కాలమునుండి అవలంబిస్తున్నది మన ప్రస్తుత ఆశయంగూడ యిదే ఇతరులందరు తమ మిత్రులని, సోదరులని స్వతంత్రభారత మహాజనులు తలచాలి తమ మాతృదేశ నిజక్షేమాభిలాష లయియెడల స్వీయ ప్రాంతాలను మరచి తాము మహత్తరమైన భారతరిపబ్లిక్ పౌరులని తలచాలి మతితత్వము అత్యంత అనర్థదాయకమైనది భారతీయ జనసంఘము, ఆర్ ఎస్ ఎస్ హిందూమహాసభ ప్రతిదాన్ని మతదృష్టితో చూచే సంస్థలు ఈ పక్షాలవల్ల దేశానికి మేలు చేకూరదని నిశ్చయంగా చెప్పగలను చెక్కుచు మిక్కిలిగా వున్న చిన్న చిన్న పక్షాలు, స్వతంత్రులు స్థిరమైన ప్రభుత్వాన్ని, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించవలసి నిర్మాణాధార్యాన్ని ప్రభుత్వంవారు దిగుమతి చేస్తున్నారు విపరీతమయిన ధరకు విదేశాలనుండి ధాన్యం దిగుమతి చేయడంవల్ల ప్రయోజనంలేదు కనుక ప్రజలు ఆహారాన్ని అధికంగా ఉత్పత్తిచేయాలి కేంద్రంలోను, రాష్ట్రాల్లోను బలీయమైన ప్రభుత్వాలను, స్థిరమైన ప్రభుత్వాలను యేర్పరచగల కాంగ్రెసుకు వోటేవ్వాలి"

### కొండజాతుల యెడల ప్రభుత్వ వైఖరి

పరిహద్దు రాష్ట్రాలను ఆసామాలో కొండజాతులవారు 12 లక్షల మంది వున్నారు ఈ జాతులను వారి సంస్కారము పరిపరించి, వారి ఆచార వ్యవహారములు, సంప్రదాయములు గౌరవించి అభివృద్ధి కావించటమే భారత ప్రభుత్వ విధానము ఇందుకు భారత ప్

## 'పట్టరీత్యా నడవక ఆస్తిపన్ను రాబట్ట లేరు'

### అమలాపురం మునిసిపాలిటీ దావాలలో జిల్లామునసబు తీర్పు

అమలాపురం డిసెంబరు 27 మాచిరాజు రామచంద్రయ్యగారు మరికొంతమంది పై అమలాపురం మునిసిపాలిటీవారు ఆస్తిపన్ను విద్యుపన్నులను రాబట్టుకోవలానికి వేసిన 5 దావాలను జిల్లా ముఖ్యపట్టణ ఇ గోన్‌పాల్వన్‌గారు నిన్న విచారించి, ప్రతివాదులకైన ఖర్చులను యిచ్చుకోమని వాదులకు పుత్తరువు చేస్తూ, దావాలను కొట్టివేశారు

మునిసిపాలిటీ వారి వాదన హారాంశం ప్రభుత్వ పుత్తరువు మేరకు యీ మునిసిపాలిటీ 1-4-48 న స్థాపితమైంది ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఆఫీసరు జిల్లా మునిసిపాలిటీ చట్టంలోని 81వ సెక్షన్‌ను అనుసరించి ఆస్తిపన్నునూ, ముద్రాను ప్రాథమిక విద్యపన్నునూ విధించివున్నారు ప్రతివాదులు తమకు విధింపబడిన యీ పన్నుల వివరాలను తెల్పించలేదు

ప్రతివాదుల వాదన: మునిసిపాలిటీ స్థాపన చట్ట సమ్మతంగా జరుగలేదు ఆకారణం చేతనే స్పెషల్ ఆఫీసరు యీ పన్నులు విధించటము కూడా చట్టబద్ధం కాదు చట్టం ప్రకారం ఎలాగు పట్టు పుస్తకాలు వుంచాలో తమునిసిపాలిటీఅలావుంచలేదు అంతేకాక మొదట తమ ఆస్తులను వ్యవసాయక భూములుగా యెంచి పన్నువేసి, మళ్ళీ ఆ విధిజప్తు భూమి పన్ను వేసి భారీస్థలాలుగా పరిగణించి పన్నులు వేశారు ఈ మార్పు జరుగుతున్నప్పుడు తమకు ముందుగా నోటీసు యివ్వలేదు దావాలు వేయబోయే ముందు నోటీసులు యివ్వలేదు పై కారణాలచేత మీరి దావాలు నిలువవు

ముసనబుగారు తమ తీర్పులో దిగువ విధంగా చెప్పారు "20-12-48 తేదీగల ప్రభుత్వ ఆర్డరు (నెం 29) అనుసరించి ఏర్పడిన మునిసిపాలిటీయే కనుక అమలాపురం మునిసిపాలిటీ ఏర్పడటం చట్టబద్ధంగానే జరిగింది 81-ఎ సెక్షను అనుసరించి యీ మునిసిపాలిటీ ఆస్తి పన్ను విధింపటానికి కౌన్సిలవారి ప్రభుత్వానుమతిని పొంది వుండాల్సిన ఈ మునిసిపాలిటీ పన్నులు విధింపటంలో మూలాధారాలైన దస్తావేజులు, పుస్తకాలు చట్టరీత్యా ఎలా వుండాలో అలా వుండలేదు వ్యవసాయక భూములను ఖాళీ వివేకవస్థలాలు పరిగణించేట్లయితే పన్నులేటులో పెరుగుదల కష్టంగా లేదు పెరుగుదలను గురించి పార్టీలకు ప్రత్యేకంగా నోటీసు యిచ్చి వుండలేదు చట్టంలోని 6వ షెడ్యూలు 9వ నూత్రాన్ని అనుసరించి యిది అవసరం. అంతేకాక సెక్షను 81-ఎ (8) ననుసరించి యిలా నూత్రపాలే ముందు ప్రభుత్వాదేశం పొందటం అవసరమై వుండగా మునిసిపాలిటీ ఆ పనిమూడా చేయలేదు మునిసిపాలిటీ చట్టాన్ని అనుసరించి వ్యవహరించనప్పుడు 854వ సెక్షన్ నిత్య రుసుం పొందాలని కూడటం పన్నులు విధించటానికి ముందు నిత్య జరుగవలసిన కార్యక్రమం జరిగి వుండాలి, పన్ను విధించే అధికారం కౌన్సిలే, ఆ మొత్తాల కోసం కోర్టులో దావా వేయటానికి కౌన్సిలువారికి అధికారం లేదు"

దావాలు తరఫున బి ఎన్ శాస్త్రిగారు వి సూర్యారావుగారి సహాయంతో వాదించారు ప్రతివాదుల తరఫున శ్రీ సూర్యనారాయణ, ఆర్ విష్ణులు, సత్యనారాయణమూర్తి, వి ఆర్. శర్మగార్లు వాదించారు స్వ వి

## వినయాశ్రమ వార్షికోత్సవం

వినయాశ్రమం, డిసెంబరు 28 శాంతాశ్రమ వినయాశ్రమాన్ని స్థాపించి నేటితో 18 ఏండ్లు గడిచాయి శారీరక ఆరోగ్యదృఢబలంతో వినయాశ్రమము నిర్వాణకార్యక్రమాన్ని యథాశక్తి నిర్వహిస్తున్నది నేడు సాయంకాలం ఆశ్రమాలమువద్ద దళిత సూర్య ప్రకాశరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పశ్చోదయ పరూజస్థాపనకు ప్రాతిపదికగా శ్యామాజీ ఆంధ్రరాష్ట్ర పౌరులై కృషిచేస్తున్నారని ప్రకాశరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో అన్నారు. గాంధీజీ కంపుకరించిన వినయాశ్రమ ధర్మశాసనం నేడు రిజిస్టరు అయింది ఇకనుండి యీ ఆశ్రమానికి శ్యామా సీతారాం, తుమ్మల బసవయ్య, దుర్గాంబ దంపతులు, ధర్మకర్తలు తుమ్మల బసవయ్యగారు వినయాశ్రమ చరిత్రను వివరిస్తూ మహాత్ముడు వెలిగించిన సత్యాహింసల జ్యోతిని ఆరిపోనివ్వకుండా చూడటమే యీ ఆశ్రమస్థాపనా లక్ష్యమని అన్నారు ఆశ్రమ నియమ నిబంధనావళిని గొల్లపూడి వెంకటసుబ్బయ్యశాస్త్రిగారు చదివి వినిపించారు కళా పల్లయ్యశాస్త్రిగారి వందనాలతో సభ ముగిసింది

3L పంచపర్వతముల అరుదయము గల
రెడ్డి అండ్ కో.(రజి.)
క్షయమహర్మరోగనిపుణులు
ఘ. కొత్త కిర్రారంగపుకిట్టు
రెడ్డి అండ్ కో., గూడూరు
(నెల్లూరు జిల్లా)

## 'నాయకత్వం నాకు నిషేధం'

### 'ఆంధ్రపౌరుని ఆదేశాన్ని' గూర్చి స్వామి సీతారాం స్పష్టీకరణ

మైదుకూరు, డిసెంబరు 29 ఈమధ్య పారంభంలో పత్రికలలో ప్రకటితమైన 'ఆంధ్రపౌరుని ఆదేశం' పాఠకలోకంలో అపోహలకు కారణమైనదని భావించి స్వామి సీతారాంగారు దిగువ స్పష్టీకరణను ప్రకటిస్తున్నారు

"నేను యీ వుద్యమంలో ఏ నాయకత్వమూ వహించుటకు పూనుకోలేదు అట్టి అర్హతకూడాలేదు ఉద్యోగరీత్యాగానీ, యితరత్రాగానీ ఆంధ్రరాష్ట్రంలో ఏ అధికారాన్ని పొందగోరటంలేదు. ఏ అధికారమైనా యిచ్చినా స్వీకరించబోను

"పశ్చోదయ సమాజంలో సభ్యుడనగుటచేతనూ, సన్యాసాశ్రమం స్వీకరించి వున్నందువల్లనూ, నాకు అధికార నిర్వహణంగానీ, నాయకత్వంగానీ నిషేధాలు నా వంతు వాకు లోనివిషయాలు నా వంతు వాకు లోనివిషయాలు నేనుచేయవచ్చును నేనిచ్చే సలహాలను నచ్చితే యితరులు అనుసరించవచ్చును

"ఆంధ్రపౌరుని ఆదేశమన్నది ప్రతిపౌరుడు లేక ఓటరు తన ఓటు కోసి అభ్యర్థికి యివ్వబడినదని నేను పలహా యిచ్చివున్నాను

"అధికారం, నాయకత్వాల విషయంలో నేనిప్పుడు తెలిపిన భావం త్రోతిదిగాదు ఆంధ్రానంద యాత్రలోనూ, ఆంధ్రయజ్ఞ సమయంలోనూ, తిరుపతి ఆర్థోబగ 8 వ విజయవాడ మునిసిపల్ హైస్కూలులో నేను వుపన్యసించినప్పుడు, దరిమిలా కూడా అనేక సభలలో యీ పంగతిని నేను స్పష్టపరిచివున్నాను కాబట్టి యీ విషయంలో ఎవ్వరూ అపోహలు పడి వక్కరలేదని యిందుమూలముగా ప్రార్థిస్తున్నాను"

## బందరులో ఆంధ్రోత్సవములు

బందరు, డిసెంబరు 35: బందరు నిజాంపేటలోని భారతీ ట్యూటోరియల్ కాలేజివారు తమ కళాశాల ఆవరణలో డి 29, 28వ తేదీలను ఆంధ్రోత్సవములు అతిదైభవముగా జరిపారు. 22వ తేదీ కార్యక్రమము వేదాధ్యయనముతో ప్రారంభమైనది కాశీనాథుని పూర్ణమల్లి కార్యనిర్వహకులుగా పతాకోత్సవము జర్పి సభకు అధ్యక్షతవహించారు అధ్యక్షుల అంధ్రోద్యమము, భాషా ప్రయుక్త రాష్ట్రాలకర్థి కరణను గురించి ఉపన్యసించారు చిట్టూరి పాలకృష్ణ శాస్త్రిగారు ఆంధ్రుల పూర్వ వైభవత్యాగము, వారిచే స్థాపింపబడిన మహా సామ్రాజ్యములనుగురించియు, నేటి ఆంధ్రుల కర్తవ్యము గురించి ఉపన్యసించారు శ్రీయుతులు సురజాడ రాఘవశర్మ, కాశీనాథరావు హాస్యరసభరితమైన ఇంజనీర, పాంకేరి ప్రవీణులసంఖ్య ఈ దేశమున తక్కువగా ఉన్నది తగినన్ని యేర్పాట్లు చేయకుండా ఊరికే ఇంజనీరింగు కళాశాలను పెంచిన లాభములేదు ఇంజనీర్ల, ప్రవీణులసంఖ్య వృద్ధిఅగుటకు తోడు వారి ప్రావీణ్యము, పౌరుష్యము, ప్రతిభ పెరుగునట్లు మనము యత్నించవలెను" అని శ్రీ ఎ ఆర్ జానకయ్యగారు నేడు ఇంజనీర్ల భవనంలో జరిగిన 29 వ ఇంజనీర్ల సంస్థ సదస్సు సేంద్ర 29 వ వార్షికోత్సవసభకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు సంఘ సభ్యుల సంఖ్య 267 నుంచి 883 కు పెరిగిందని యీ ఆనందకరమైనదిగాని తెలిపారు.

విరమిస్తూన్న అధ్యక్షులు ఎం. ఎస్ తిరుమలై అయ్యంగార్ స్వాగతవచనములు తెలిపారు డా॥ లక్ష్మణస్వామి మొదలయినవారు ఇంజనీర్ల మహత్తర బాధ్యతలను, కర్తవ్యాన్ని గూర్చి ప్రసంగించారు ఎల్. వెంకటకృష్ణ అయ్యరుగారు తిరుమల అయ్యంగారి చిత్రాన్ని ఆవిష్కరించారు. యం. ఆనందరావుగారు వార్షిక నివేదికను సమర్పించారు

శ్రీ జానకయ్యగారు తమ అధ్యక్ష ప్రసంగంలో ఇల్లా చెప్పారు - "ఇంజనీర్లకు అతాధమమందిరమైన ఈ భవనము భారతదేశ ఇంజనీర్లు అందరకు యాత్రాస్థలముగా మనము మార్చవలెను దక్షిణ భారతమున కెప్పటికన్న ప్రాకారులు, ఇంజనీరింగు విశేషములు పనివాళ్లు, చిత్రకులు, సర్వపనుగ్రహకులుమనకు విలయమై ఇది ఒక కార్యోద్ధర ప్రదర్శనాలయమగ కావలెను, అందుకు ఇంజనీరింగు సంస్థలన్నియు అధునిక మార్పుతన విశేషముల తెలుపుచూ మనకు పనికారము చేయవలెను. ఈ మందిరము యంతకంటైన ఇంజనీర్ల భారతదేశ సేవకు తమ జీవితములను అంకితము చేర్చి, భక్తి శ్రద్ధాసక్తులతో పని చేయుట ఉత్సాహమును, దేశ, కార్యిద్ర నిర్మూలనకు దీక్షతో ఎటులపని చేయవలెనను తీర్మానము పురికొల్పవలెను ఇట్టి పనిని ఇంజనీరింగుసంఘ సంబంధించిన గ్రంథాలయమునుగూడా కాలక్రమేణ పరిపుష్టం చేయవలెను ఇందుకు తగినస్థలము, భవనములు మనము పొందింపలేకపోయాము. ఇంజనీరింగులో ఏ విషయము కావలెనన్నను తెలుపు విజ్ఞానమందిరముగా ఇది పరిఢవిల్లవలెను తరచు ఇంజనీరింగు ప్రదర్శనములు నిర్వహించి ప్రయోజనకరమగు పటములు చూడవలెను"

"మద్రాసు విద్యుచ్ఛక్తి గ్రిడ్ 30 ఏండ్లుగా పనిచేయుచున్నది కాలేజీ పాఠశాలలు, మెట్టూరు, హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీములు, మద్రాసు, కొచ్చిన్, విశాఖపట్నం, నెల్లూరు, మధురై మున్నగు ధర్మల్ పద్ధతులవల్ల విద్యుచ్ఛక్తి జ్యాస్ చిత్రమగుచున్నది మద్రాసు ధర్మల్ స్కీము విజయమయింది హైడ్రో స్కీములు కూడా కార్యరూపమగు కాపవచ్చునట్లు నా యు భారం పంచి, యీవిషయంలో ప్రభుత్వం వారి సహకారాన్ని అర్థించాలని మనకు తీర్మానించారు. స్వ వి

## నిర్దుష్టమైన ప్రణాళికప్రకారం దేశాభ్యుదయానికి కృషిచేయండి

### ఇంజనీర్లకు డా॥ లక్ష్మణస్వామి కర్తవ్య బోధ

### పరిశోధనాసక్తి పెంపొందించాలని హితవు

మద్రాసు, డిసెంబర్ 31 "దేశాభివృద్ధికి ఇప్పుడుజరుగుతున్న యత్నాలలో ఇంజనీర్లకర్తవ్యం మహత్తరమైనది ప్రజలు ప్రభుత్వమూగూడా పశ్చిమ దేశపరిశ్రమాభివృద్ధికి ఇంజనీర్లపైనంపెడాతో ఉన్నమనం ఒకతన్నినిర్ణయాలకను అనుసరించి గాక, యథాలాభ అభ్యుదయానికి మనం అలవాటుపడితిమి కాస్త్రమార్గాన, పరిశోధనల వినియోగించుకొని దేశాభ్యుదయానికి కృషి చెయ్యాలి" అనినదలకు విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు డా॥ ఆర్కాటు లక్ష్మణస్వామి మొదలయ్యారు గారు నిన్న సాయంత్రం ఛేపాక్‌లో ఇంజనీర్ల సభను ప్రారంభిస్తూ చెప్పారు.

వారి ప్రసంగంలో ఇలా అన్నారు "ఆయా ప్రత్యేకవిషయాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుకు ఇంజనీర్లకు తిర్పీదునివ్వాలని ఢిల్లీలో ఇంటర్ యూనివర్సిటీబోర్డు సంయుక్తసంఘం వారు తీర్మానించారు పరిశోధనఅన్న ఆసక్తిగాని, సౌకర్యములుగాని భారతదేశంలో ఉన్నవి ఈ విషయమై ఇంజనీర్లు హెచ్చుశ్రద్ధ చూపవలెను రాష్ట్రంలో ఇప్పుడుఉన్న అటు ఇంజనీరింగు కళాశాలలకుతోడు వచ్చేఏడు మరొక ఇంజనీరింగు కళాశాల రానున్నది అందు ఐదు మద్రాసువిశ్వకళాపరిషత్తుకు అనుబంధించి ఉన్నవి అప్రెంటిస్ కోర్సు పట్టే లాంఛనప్రాయంగాదు శిల్పానికికూడా ఇంజనీరింగులో ప్రాధాన్య మివ్వవలెను ఇంజనీర్లు దేశాభివృద్ధికి దీక్షతో కృషిచేసి దేశం యొక్క కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపచేయదగునాక"

### నారాయణ రెడ్డిగారి సూచనలు

మద్రాసు, డిసెంబరు 29 "పరియైన యంత్రపరికరములు, పరిశోధనా సామగ్రి, పరికరములు లభించినచో భారతి ఇంజనీర్లు ప్రపంచంలో ఎవ్వరికన్నా తీసిపోరు విద్యుచ్ఛక్తి అభివృద్ధియే జపాను యున్నత దేశములు ఆర్థిక సంపదను, సంపన్నతను చేసి, దేశముయొక్క మూలమూర్చి, అభ్యుదయానికి కారణమైనది. భారతదేశ అభ్యుదయమునకు మన మందరము కంకణధారులము కావలెను అయితే శిక్షణపొందిన ఇంజనీర, పాంకేరి ప్రవీణులసంఖ్య ఈ దేశమున తక్కువగా ఉన్నది తగినన్ని యేర్పాట్లు చేయకుండా ఊరికే ఇంజనీరింగు కళాశాలను పెంచిన లాభములేదు ఇంజనీర్ల, ప్రవీణులసంఖ్య వృద్ధిఅగుటకు తోడు వారి ప్రావీణ్యము, పౌరుష్యము, ప్రతిభ పెరుగునట్లు మనము యత్నించవలెను" అని శ్రీ ఎ ఆర్ జానకయ్యగారు నేడు ఇంజనీర్ల భవనంలో జరిగిన 29 వ ఇంజనీర్ల సంస్థ సదస్సు సేంద్ర 29 వ వార్షికోత్సవసభకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు సంఘ సభ్యుల సంఖ్య 267 నుంచి 883 కు పెరిగిందని యం ఆనందకరమైనదిగాని తెలిపారు.

విరమిస్తూన్న అధ్యక్షులు ఎం. ఎస్ తిరుమలై అయ్యంగార్ స్వాగతవచనములు తెలిపారు డా॥ లక్ష్మణస్వామి మొదలయ్యారుగారు ఇంజనీర్ల మహత్తర బాధ్యతలను, కర్తవ్యాన్ని గూర్చి ప్రసంగించారు ఎల్. వెంకటకృష్ణ అయ్యరుగారు తిరుమల అయ్యంగారి చిత్రాన్ని ఆవిష్కరించారు. యం. ఆనందరావుగారు వార్షిక నివేదికను సమర్పించారు

శ్రీ జానకయ్యగారు తమ అధ్యక్ష ప్రసంగంలో ఇల్లా చెప్పారు - "ఇంజనీర్లకు అతాధమమందిరమైన ఈ భవనము భారతదేశ ఇంజనీర్లు అందరకు యాత్రాస్థలముగా మనము మార్చవలెను దక్షిణ భారతమున కెప్పటికన్న ప్రాకారులు, ఇంజనీరింగు విశేషములు పనివాళ్లు, చిత్రకులు, సర్వపనుగ్రహకులుమనకు విలయమై ఇది ఒక కార్యోద్ధర ప్రదర్శనాలయమగ కావలెను, అందుకు ఇంజనీరింగు సంస్థలన్నియు అధునిక మార్పుతన విశేషముల తెలుపుచూ మనకు పనికారము చేయవలెను. ఈ మందిరము యంతకంటైన ఇంజనీర్ల భారతదేశ సేవకు తమ జీవితములను అంకితము చేర్చి, భక్తి శ్రద్ధాసక్తులతో పని చేయుట ఉత్సాహమును, దేశ, కార్యిద్ర నిర్మూలనకు దీక్షతో ఎటులపని చేయవలెనను తీర్మానము పురికొల్పవలెను ఇట్టి పనిని ఇంజనీరింగుసంఘ సంబంధించిన గ్రంథాలయమునుగూడా కాలక్రమేణ పరిపుష్టం చేయవలెను ఇందుకు తగినస్థలము, భవనములు మనము పొందింపలేకపోయాము. ఇంజనీరింగులో ఏ విషయము కావలెనన్నను తెలుపు విజ్ఞానమందిరముగా ఇది పరిఢవిల్లవలెను తరచు ఇంజనీరింగు ప్రదర్శనముల నిర్వహించి ప్రయోజనకరమగు పటముల చూడవలెను"

"మద్రాసు విద్యుచ్ఛక్తి గ్రిడ్ 30 ఏండ్లుగా పనిచేయుచున్నది కాలేజీ పాఠశాలలు, మెట్టూరు, హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీములు, మద్రాసు, కొచ్చిన్, విశాఖపట్నం, నెల్లూరు, మధురై మున్నగు ధర్మల్ పద్ధతులవల్ల విద్యుచ్ఛక్తి జ్యాస్ చిత్రమగుచున్నది మద్రాసు ధర్మల్ స్కీము విజయమయింది హైడ్రో స్కీములు కూడా

## మీనీ కేసులో కమిటల్ అర్ధరు

### రికార్డు చేయలేదని రాజోలు మేజిస్ట్రేటుపై ఆరోపణ

మద్రాసు, డిసెంబరు 21: ఒకఖూనీ కేసు సందర్భంలో రాజోలు పబ్లిక్ మేజిస్ట్రేటు కమిటల్ ఆర్డరును కోర్టులో మాత్రమే చెప్పి దానిని వ్రాతిమూలకముగా రికార్డులో చేర్చలేదని ఆరోపణ హైకోర్టు న్యాయవాదులు విచారణలో నిన్న జస్టిస్ ఎ. ఎస్ పి అయ్యరుగారి ఎదుట ఒకటైలు దరఖాస్తు సందర్భంలో చేయబడింది.

రాజోలు స్టేషనరీ పబ్లిక్ మేజిస్ట్రేటు ఫైలులోని పి ఆర్ సి 8/51 లోని మొదటి యిద్దరు ముద్దాయిలైన బల్లి పరస్వతి, బల్లిరెడ్డిగారి తిరపుడ యీజామీను దరఖాస్తు చేయబడింది రెండవ ముద్దాయి అయిన బల్లిరెడ్డికి నవంబరు 2 వ హైకోర్టులో ఒకసారి జామీను యిచ్చినట్లు ఆరోపించబడింది నవంబరు 80 వ మేజిస్ట్రేటు బల్లిరెడ్డిని రిమాండుచేస్తూ, యీతనిని పెద్దమనుషుల కమిట్ చేసినట్లు కోటేశ్వరరావుగా చెప్పారికానీ, కమిటల్ ఆర్డరును కోర్టులో దరుకలేదని, కాబోలు దరఖాస్తు పెట్టుకొన్నా, కాబోలు యీయలేదు కాబట్టి, మేజిస్ట్రేటు యీకేసులోని ఆర్డరుకూ యితర కేసులలోని తీర్పులను కూడా వ్రాసివుండలేదని దరఖాస్తుదారు నిర్ణయించారు. పైకోర్టు అయిన హైకోర్టు జామీను యిచ్చిన మేజిస్ట్రేటు 3 వ ముద్దాయిని కస్టడీలో తీసుకోవటం న్యాయవిరుద్ధమని కూడా ఆరోపించబడింది

న్యాయమూర్తి ఎ ఎస్ పి అయ్యరు రెండవ ముద్దాయి బల్లిరెడ్డికి జామీను యిచ్చారు. తూర్పు గోదావరిజిల్లా మేజిస్ట్రేటు అండ్ సెషన్సుజడ్జి తమకు రాజోలు పబ్లిక్ మేజిస్ట్రేటు ఆకమిటల్ ఆర్డర్ కాబూకు కోటులు పంపినదీలేనిదీ విచారించమని కోరుతూ, మొదటి ముద్దాయి విషయంలో అభ్యర్థన కోరారు రెండు వారాలలోగా ఆ తూర్పు గోదావరి జిల్లా మేజిస్ట్రేటు అండ్ సెషన్సుజడ్జి సమాధానం యీయాలనీ, లేకపోతే మొదటి ముద్దాయికి కూడా జామీను యీయవచ్చునని నిర్దేశించారు

పిటిషనర్ తిరపుడ అడిని రామారావు, ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి టి రంగస్వామి అయ్యంగార్లు వాదించారు.

---

1,84,000 కి వి ఎ; 5100 మైళ్ల ట్రాన్స్‌మిషనులైన్లు, 3,75,000 మంది లాభంపొందువారూ ఉన్నారు పథకపు పండ్లలో దీన్ని రెట్టింపు చేయు ప్రతిపాదనలు ఉన్నవి. మాచ్‌ఖండ్, మోయార్, పైకారా యంత్రములు వ్యాప్తి, మద్రాసు యంత్రములవ్యాప్తి రాయలసీమలోను, తుంగభద్ర ప్రణాళికలు ముందంజవేసినవి విద్యుచ్ఛక్తి పెంచుటకుచేయు ఈ యత్నములు ప్రజాసేవకుయొక్క జీవన ప్రమాణమును వృద్ధిచేయుటకు ఉపయోగపడును. విద్యుచ్ఛక్తి వ్యాప్తిలో మద్రాసు అగ్రగామిగా ఉన్నదు 2500 గ్రామములకుమించి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయలేకున్నాము. ఈ మార్గమున మనమెంతో పురోగమించవలసి ఉన్నది పెద్ద పరిశ్రమల వికేంద్రీకరణచేసి, విద్యుచ్ఛక్తి సహాయమున గృహ పరిశ్రమల భాగించిన దేశము సౌభాగ్య సంపన్నము కాగలదు"

"వృత్తిపై పెన్నాడు ప్రాకారులు, మండా ప్రాకారులు నిర్మాణము తీవ్ర పరిశీలనలో ఉన్నది: పేటిపల్ల మొత్తం 5,00,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించగలదు. మాచ్‌ఖండువల్ల లక్ష కిలోవాట్లు, మేటూరువల్ల 85 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తాయి కాగలదు"

"దక్షిణార్కాటులో పిగ్మైట్ గనుల (వెంకటరంగు బొగ్గుగనులు) పరిశోధన ప్రవీణసంఘము పనిచేయుచున్నది. ఇది సఫలమైనపుడు మనకు రవాణాలోని ప్రతిబంధకములు తీరగలవు నీర్వజ్రర్లండులో 'గిరాబస్' అను కొత్తరకపు బస్సు విద్యుచ్ఛక్తి సహాయమున నడుచుచున్నది ఇందు 22 ప్రయాణీకులు ఎక్కవచ్చును జనసమర్థం హెచ్చుగా ఉన్నచోట్ల ఇట్టి బస్సులు ఉపయోగించవచ్చును" ఇట్టి బస్సులు పనిచేసినప్పుడు విదేశాలపై పెట్రోలునకు ఆధారపడ నవసరం లేదు దప్పుడు లేకుండా బస్సులు నడుపగలవు తూము బాల్గు మైళ్లకు 'ఫ్యూస్టిల్'లో విద్యుచ్ఛక్తిని పూరించుకోవచ్చును రైలుఇంజన్ల ఉత్పత్తి వంటి పెద్ద యంత్రపరిశ్రమలను విద్యుచ్ఛక్తితో పాదించవచ్చును

"ఇంజనీర్లును, తృప్తితో, శాంతికాముల్లై, జిజ్ఞాసాపరులై, ప్రేయస్కాములై, త్యాగశీలతతో పని చేయగలరు అయితే వారి కనీస అవసరములు నిమిత్తం వారి కిక్కట్టుకు బృహత్కార్యక్రమం ఇంజనీరు గారి దారిద్ర్యమును నిర్మూలించి, ప్రజా జీవన ప్రమాణమును పెంచుటకు తోడ్పడదగు నాక."

## ఆంధ్రప్రదేశములో ఒక క్రొత్తజిల్లా

### భావరాజు కృష్ణారావుగారి సూచనలు

ఆంధ్రప్రాంతములో కొత్తగా ఒక జిల్లాను ఏర్పరచుటకు ప్రభుత్వము వారు ఆలోచించుచున్నారని పత్రికలలో వార్త వచ్చినది అది శ్రీకాకుళంలోని కొన్ని తాలూకాలను కడప, కర్నూలు, గుంటూరు జిల్లాలలోని కొన్ని తాలూకాలను-ఒకదానికొకటి చేరియున్న తాలూకాలను అన్నింటిని కలిపి ఒక క్రొత్తజిల్లాను నిర్మించు టావశ్యకమని యొక్క సెల్లూరు ప్రముఖుడు సూచించినట్లు! ఆ తాలూకాలన్నియు ఆర్థికముగ విద్యావిషయకముగ కాకపోకలకు సౌకర్యముల విషయకముగ ఇన్నియేల, పర్వవిధములు గను ఐనుకబడియుండిన కారణమున, వాటి అన్నింటిని తీర్చి యొక ప్రత్యేక జిల్లాక్రింద నేకూర్చి నిర్మించినచో, ఆ ప్రాంతముకూడా అభివృద్ధికి లాభమని ఆ నాయకుడు సూచించినాడట! ఆయన చేసిన సూచనలలో ఒకటి రెండూ పరిశీలన కోరునట్టి విషయములు మాత్రము కలవు నెలూరిలోనుండి ఉత్తరఖండమున కలవు పాదిలి, దర్శి, కనిగిరి తాలూకాలతోపాటు కందుకూరును కూడా క్రొత్తజిల్లాకు కలుపవలయును. కందుకూరు తాలూకా కూడా చాలా వెనుకబడియున్న తాలూకాయని యెల్లరకును తెలిసిన విషయము. ఆ తాలుకు తాలూకాలను కలిపి యొక చక్కని ఏకఖండమును కడపజిల్లాలోని బద్వేలు తాలూకాను క్రొత్తజిల్లాలో చేర్చు టావశ్యకము కర్నూలు జిల్లాలోని గిద్దలూరు తాలూకాను కూడా మార్కాపురం తోపాటు క్రొత్తజిల్లాకు చేర్చుట ధర్మము గిద్దలూరు తాలూకాకు కంభం తాలూకాయని పేరు. కాని కంభం తాలూకాకు ముఖ్యపట్టణము గిద్దలూరు నెల్లూరి ప్రముఖుడు కంభంతాలూకా పేరు, గిద్దలూరు తాలూకా పేరని యూహించినట్లు న్నాడు గుంటూరు జిల్లానుండి, పత్తిపల్లి, పరకాలావుపేట తాలూకాలను విడదీయుట అసందర్భమైనపని పత్తిపల్లి తాలూకా కృష్ణానదియొడ్డును చేరియున్నది ఒక ప్రక్క పల్నాటిని, మరియొక వంక గుంటూరు పత్తిపల్లి తాలూకాలను అంటియుండి సుస్థిరముగానున్న పరకాలావుపేట తాలూకాను తీసుకొనిపోయి క్రొత్తజిల్లాలో గలుపుట ఎంతమాత్రము సబబుగాదు. కాని గుంటూరునుండి విసుకొండ ఒంగోలు తాలూకాలను విడదీయవచ్చును. అది జొన్నలగడ్డంతిని కలిసి యున్నది అ రీతిగా విడదీసిన ఉత్తర నెల్లూరి సీమలోని కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలను, కడపలోని బద్వేలును, కర్నూలులోని మార్కాపురం గిద్దలూరు తాలూకాలను, గుంటూరులోని ఒంగోలు, వినుకొండ తాలూకాలను చేర్చి క్రొత్తజిల్లా నిరాటంకముగ నిర్మింపవచ్చును కొచ్చెర్లకోట దివి ఇనుము రెండుగ విభజించి, ఉత్తర ఖండమును దరిశి తాలూకాను, దక్షిణ భాగమును పొదిలికిని కలుపవచ్చును అ రీతిగా తొమ్మిది తాలూకాలుగల క్రొత్తజిల్లా ఏర్పడును. ఆ క్రొత్తజిల్లాకు చర్నవిషయముల చేరను ఒంగోలు ముఖ్యపట్టణము కాదనును. ఆ క్రొత్త జిల్లాకు ఒంగోలుజిల్లాయని కూడ పేరు పెట్టవచ్చును కందుకూరు కనిగిరి బద్వేలు తాలూకాలను ఒక సబ్ డివిజను క్రిందను, పొదిలి, దర్శి, గిద్దలూరు తాలూకాలను ఒక సబ్‌డివిజను క్రిందను, ఒంగోలు, వినుకొండ, మార్కాపురం తాలూకాలను మూడవ సబ్‌డివిజను క్రిందను ఏర్పరుపవచ్చును ఈ ప్రాంతములందు రహదారీరోడ్లు లేవు రైలుమార్గములు లేవు కావున వినుకొండనుండి దర్శికి, అక్కడ నుండి పొదిలి మీదుగా కనిగిరికిని, అక్కడ నుండి అటు పొయారు, ఉదయగిరుల మీదుగా బద్వేలుకును, పొదిలి నుండి ఆత్మకూరుకును అక్కడనుండి పెన్నదాటి కావూరు మీదుగా వెంకటగిరివరకు కలుపుచు రైలుమార్గము వేయవలయును అపుడీ ప్రాంతమంతయు అభివృద్ధికి రాగలదు ఈ క్రొత్త జిల్లా ఎంత త్వరలో ఏర్పడిన ఆప్రాంతమున కంత లాభము

### క్రొత్తజిల్లాకు మార్కాపురం ముఖ్యపట్టణం చేయాలి

మార్కాపురం, డిసెంబరు 21 ప్రభుత్వం మెట్టతాలూకాలన్నీ కలిపి ఒక క్రొత్త జిల్లాగా చేయబోతున్నారని తెలిసి, అందుకు హర్షిస్తూ యీజిల్లాకు గుండ్లకమ్మజిల్లా అని పేరు పెట్టవలసిందిగా డా ఎస్. వెంకటేశ్వర్లుగారు సూచిస్తున్నారు. ఈ ప్రాంతంలో వుండే తాలూకాలలోనుండా చాలా మటుకు యీ గుండ్లకమ్మనది ప్రవహిస్తున్నది కాబట్టి యీ పేరు పెట్టాలంటున్నారు ఈ క్రొత్తజిల్లా సరిగా పట్టణమైన వుండటంచేతను, కేంద్రస్థితి సరిగా వున్నందువల్లనూ మార్కాపురాన్నే ముఖ్యపట్టణం చేయాలని అంటున్నారు. అదికాక యిక్కడ క్రొత్త భవనాలు కట్టేందుకుస్థలమూ, సమీప అడవులలో కర్ర, కాయిదొరుకుతుంది ఇదివరకే యిక్కడ పలకల పరిశ్రమ ప్రపంచ విఖ్యాతిమై వున్నందువా, యీ పెట తాలూకాలన్నిటికీ కలిపే బస్సుస్టాండుకు యిదిమాత్రమే స్థలమై వున్నందుకూడా మార్కాపురాన్నే ముఖ్యపట్టణం చేయమని కార్యకర్తలు కోరుతున్నారు.

## ఆంధ్రసాహిత్యం

### దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి ప్రసంగం

మద్రాసు, డిసెంబర్ 29: "నన్నయ్య కాలమునుంచి నేటివరకు గూడా ఆంధ్ర సాహిత్యం ఎడతెగని ప్రవాహం క్రిందనే పస్తూ వచ్చింది భారతి దేశంలోని ఇతరప్రాంతీకవులతో పోల్చి చూసినప్పుడు ఆంధ్ర ప్రాంతంలో అనమం ఎనమండుగురైనా బాగా ప్రకర్షకి అర్హులైన కవులు ఉన్నారన్న నా పూర్వ భావాన్ని పునర్ఘటన చేస్తున్నాను దేశభాషల్లో ఇంతవరకువచ్చిన కవిత్వాన్ని లెక్కచూసుకుంటే తెనుగుపోటి తక్కువ కేళ భాషలు అల్లా ఉండిగా చివరకు సంస్కృతం గూడా పాటి రాలేదేమోనని నాకు ఒక అనుమానం ఉన్నది" అని శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు నిన్న సాయంత్రం దోర్చల కోటిశాస్త్రిగారి అస్యతుతను త్యాగరాయనగర "సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బు" లో జరిగిన సభలో ఆంధ్ర సాహిత్యాన్ని గూర్చి మాట్లాడుతూ చెప్పారు. వ్యాగతోపన్యాసానంతరం శ్రీ కృష్ణశాస్త్రిగారు ఇల్లా అన్నారు:- "చిన్నప్పటి నుంచి మా తండ్రిగారి కవితా గోష్ఠుల వల్లనైతేనేమి, నేనుండిన వాతావరణం వల్లనైతేనేమి తెనుగు సాహిత్యం అంటేను, తిక్కనా తెనుగు కవులంటేను నాకు ఎక్కడ అభిమానం కార్తంలో జరిగింపబడింది. తెనుగు అన్న అక్

# ఫ్యాక్టరీ ఉద్యోగుల కార్మికుల భీమా

## అమలు పరచుటకు భారత ప్రభుత్వ సన్నాహములు

మద్రాసు, డిసెంబరు 30 విద్యుచ్ఛక్తి లేదా ఆవిరిశక్తితో నడిపింపబడే యంత్రాగారములందు 20 మంది గాని, అంతకెక్కువమందిగాని పని చేయుచున్నట్లయితే, అట్టి ఫ్యాక్టరీలలో మొత్తము ప్రతిఫలము మాసము 1కి రూ 400 లకు మించకుండా ఉండే టటువంటి ఉద్యోగులకు కాక పని వాండ్లకు భారత ప్రభుత్వము శాసించి యుండిన 1948 సం॥పనివారల ప్రభుత్వ భీమా చటము కర్తించును ఇది క్రమక్రమంగా దేశమంతటను కర్తింపజేయబడును ప్రస్తుతము దీనికి సంబంధించిన ప్రాంతీయ కార్యాలయములు బొంబాయి, మద్రాసు, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ నగరములందు ఏర్పాటు చేయబడినవి

ఈ కార్మికసంఘ భీమా కొరకై ఒక కేంద్రసంస్థ ఏర్పాటు చేయబడినది దీనిపేరు కార్మికజనోపయోగ ప్రభుత్వ భీమాసంస్థ దీనిని 1948సం॥లో అప్పటి కనర్నరు జనరలుగానున్న సి రాజగోపాలాచారిగారు ఉపక్రమించిరి ఈ అక్టు గనులలో పనిచేసే వారికి కర్తించదు పైకెప్పిన భీమా సంస్థ యొక్క నిర్వాహక వర్గంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు ఆయా రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ఫ్యాక్టరీ ఆసాముల సంఘ ప్రతినిధులు, కార్మికసంఘ ప్రతినిధులు, వైద్యసంఘ ప్రతినిధులు కలరు కేంద్ర ప్రభుత్వపు కార్మిక శాఖా మంత్రి జగ్జీవనరాంగారు, యీ సంస్థకు అధ్యక్షులు కేంద్రప్రభుత్వపు ఆరోగ్య శాఖామంత్రి రాజకుమారి అమృతకౌరుగారు యీ సంస్థకు ఉపాధ్యక్షులుగా ఉన్నారు ఈ సంస్థకు డా॥ సి యల్ కైత్ లాలుగారు డైరెక్టరు జనరలుగా ఉన్నారు

మద్రాసు ప్రాంతీయ శాఖా సంస్థకు డైరెక్టరుగా ఉన్న మి ఆర్ పటేలుగారు యీ భీమా సౌకర్యములనుగూర్చి చేసిన యిలా చెప్పారు

(1) అస్వస్థతవల్లగాని, (2) ప్రసవ దినములవల్లగాని (3) అవయవము వైకల్యము లేదా దౌర్బల్యమువల్లగాని, పని చేయజాలని సందర్భములో యీ భీమాగ్రహీతుండి అట్టివారికి ద్రవ్యసహాయము చేయబడును (4) కుటుంబ శ్రేయస్సు సహాయము చేయుటకుకూడా ఏర్పాటు కలవు వైద్యసహాయము కూడా చేయబడుటకై వైద్యశాలలు ఏర్పాటు చేయబడును

పై చెప్పిన మొదటి 4 విధములైన ద్రవ్యసహాయము ఏకమొత్తంగా యివ్వబడదు కాలక్రమమునగా గడువు చెందిన దశాలవారీగా యివ్వబడును వైద్య సహాయం నిమిత్తమై ప్రత్యేక ఔషధాలు ఏర్పాటు చేయబడును ఈ వైద్యశాలల కొరకు అయ్యే ఖర్చును కాస్త్రీ ప్రభుత్వాలన్నవు యీభీమా సంస్థయున్ను భరించి తీరవలెను

పనిదుమూపంగా యివ్వబడే సహాయం ఆయా కార్మికుల భీమా ఉద్యోగుల జీతనములో రిమాండమి మగంబంతుగా ఉంటుంది

ఈ భీమా సంస్థకు కావలసిన ద్రవ్యనిధి ఫ్యాక్టరీల యజమానులవద్ద నుండియు, కార్మికులవద్ద నుండియు ఆకులో చెప్పబడిన రేటు ప్రకారం వసూలు చేయబడును ఇందుకు నిమిత్తమై పని వాండ్లకు తరగతులుగా వారి వారి జీతపు ప్రమాణములకు బట్టి విధిచేంపబడి యున్నారు.

ఈ భీమా సంస్థయొక్క పరిపాలనా నిర్వహణ ఖర్చులో మూడింట రెండు వంతులను కేంద్రప్రభుత్వం మొదటి అయిదేండ్లు తరకు భరిస్తుంది ఇంగ్లాండులో అమలు పరచబడిన కార్మిక భీమాపద్ధతి ననుసరించి యీ దేశంలో ఇది అమలు పరచబడింది. ఇతర వర్గముల ఉద్యోగులకు కూడా దీనిని ఉత్తరోత్తర వర్తింప జేయవచ్చును.

## పోలింగ్‌రోజుల్లో జీతంలేని సెలవు

చీరాల, డిసెంబరు 29 పోలింగ్ జరిగే తేదీలలో ప్రైవేటుసంస్థలు జీతంలేని సెలవులీయవచ్చునని మద్రాసు ప్రభుత్వంచేసిన వుత్తరువును పి తిరుమల రావుగారు విమర్శిస్తున్నారు ధరలు ఆకాశాన్ని అంటే ఈరోజుల్లో ఓటు చేయగోరే వారికి జీతంలేకుండా చేయటం తగదని యీయన అంటున్నారు ఇప్పటికైనా వెంటనే జీతంతోకూడా సెలవు యీయవలసిందిగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతున్నారు

# ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాష్ట్రంలో వివిధపార్టీల ప్రచారం తీవ్రమౌతున్నది

## తెనాలిలో కాంగ్రెస్‌కు విజయావకాశం

తెనాలి, డిసెంబరు 27 అన్నిరాజకీయ పక్షాలకూ యీపట్టణం ఒకవిధంగా కేంద్రస్థానమైనందున వివిధపార్టీలవార ప్రచారకేంద్రాలను ఇక్కడ నేర్పాటించి తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు అభ్యర్థుల చేర్పులో పట్టణంలోని గోడలన్నీ నిండిపోయాయి రాత్రనక, పగలనక ప్రచారం కొనసాగుతున్నది వివిధ నియోజకవర్గాలలో పార్టీల బలాబలాలనుగూర్చి విచారించగా ఇంతవిధంగా వున్నట్లు తెలుస్తున్నది

అమృతలూరు: కాంగ్రెసు అభ్యర్థి చెలుపోలు శ్రీరామయ్యగారి కృషికి లోక్ పార్టీ తరపున పోటిచేస్తున్న శేరణుల రామస్వామిగారితో తీవ్రమైన పోటీవున్నది ఇద్దరూ కాంగ్రెసులోనివారే వీరిద్దరు పరూ అన్ని గ్రామాలలోనూ బంధువులు వున్నారు ఇద్దరికీ పలుకుబడి వున్నది వీరి బలాబలాలు కొలవటం కష్టంగావున్నా, ప్రజాపార్టీ, కృషికార్ లోక్ పార్టీ, స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెసుకు వ్యతిరేకంగా పడే వోట్లనూ ఎలాగూ సంయోగిపోతున్నారుకాబట్టి అంతిమ విజయం కాంగ్రెసు అభ్యర్థికే దక్కుతుందని అనిపిస్తున్నది

తెనాలి: కాంగ్రెసు అభ్యర్థి ఆలపాటి వెంకటరామయ్యగారితో పోటీ చేస్తున్న కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థి రావి సత్యనారాయణగారికి కమ్యూనిస్టుపార్టీ సహకారం లభించింది వీరుభయుల పోటీ తీవ్రంగా వుంది వీరుకాక పోలిస్టులుకూడా పోటీ చేస్తున్నా, యీ పార్టీకి పల్లెలలో హెచ్చు పలుకుబడి లేదు పల్లెలలో లేని బలాన్ని పట్టణంలో కూడగట్టుకోగలమని వారు అనుకొంటున్నారు ప్రజాపార్టీ అభ్యర్థి పుట్టా రాఘవయ్య నాయుడుగారు, కాంగ్రెసేతర పార్టీలవారు అందరూ కలసి కాంగ్రెసు ప్రభుత్వాలను విమర్శించటంలో పోటీ పడుతున్నారు రామరాజ్య పరిషత్తు అభ్యర్థి అయిన కోటంరాజు కృష్ణారావుగారు తమ దగ్గిరకు వచ్చిన వారికి రామరాజ్య ఆశయం చెప్తున్నారుకానీ, పనిగటుకు ప్రచారం చేయటం లేదు ఈ నియోజక వర్గంలో కూడా కాంగ్రెసు అభ్యర్థి ఆలపాటి వెంకట్రామయ్యగారు గెలవటానికి ఎక్కువ అవకాశాలు వున్నాయి

దుగ్గిరాల కాంగ్రెసు అభ్యర్థి అవుతులరామిరెడ్డిగారితో కృషికి లోక్ పార్టి తరపున పూరాకు వరసింహారావుగారు తీవ్రంగా పోటీ చేస్తున్నారు వీరితో పాటు కమ్యూనిస్టుపార్టీ తరపున కోగంటికోటయ్యగారు పోటీలో వున్నారు పూరాకు వరసింహారావుగారు కోగంటి కోటయ్యగారు వుభయులూ కాంగ్రెసును ఓడించేందుకు కలసి పని చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది స్వతంత్రుడుగా బ్రహ్మానంద బాలయోగిగారు పోటీ చేస్తున్నారు అంతిమంగా కాంగ్రెసుకే విజయం తిథ్యమని అనిపిస్తున్నది

రేపల్లె కాంగ్రెసు తరపున స్థానిక శాఖామంత్రి కల్లూరి చంద్రమౌళిగారు నిలబడ్డారు కృషికి లోకపార్టీ అభ్యర్థి గోగిశేటి రామనాథరాగారు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి పోటూరి హనుమంతరావుగారు తీవ్రమైన కిసాన్‌మజ్దూర్ ప్రజాపార్టీ టికెట్టుతో తెనాలి వాస్తవ్యులు నీలం రాఘవయ్య నాయుడుగారు, ఓడిసా గెలిచిన మంత్రిగా పోటీ చేయటమే ఘనమని ఎంచి పోటీ కిదిగారు ఎవరెంత ప్రయత్నించినా ఆ నియోజక వర్గంపట్ల మంత్రిగారు కనుపరచిన శ్రద్ధ అక్కడి ఆబాలగోపాలానికి తెలుసు అందుచేత చంద్రమౌళిగారి విజయం తథ్యం

తెనాలి పార్లమెంటు: కాంగ్రెసు అభ్యర్థి కొత్త రాఘవయ్య చౌదరిగారు రాత్రింబవళ్లు ప్రచారం చేస్తున్నారు వీరితో పోటీచేస్తున్న కృషికి లోక పార్టీ అభ్యర్థి కీరం సుబ్బారావుగారి పేరు ఏప్రచార పథకాలలోనూ వినిపించటం లేదు తెనాలి నియోజక వర్గంలో కృషికి లోకపార్టీ వారు కాపీడ్ కొరిటాల సత్యనారాయణ పేరును వాడుతూ, వారికే ఓటు యిమ్మంటున్నారు కాని కీరం సుబ్బారావుగారి పేరు వినిపించటం లేదు కొత్తగా ఉద్యోగానికి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరిన కొత్త రాఘవయ్య చౌదరిగారిపై యీనియోజక వర్గంలో చాలా మందికి మంచి అభిప్రాయం వున్నది (స్వ వి)

## మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం

మంగళగిరి, డిసెంబరు 27: ఈనియోజకవర్గంలో ఎసెంబ్లీకి కమ్యూనిస్టు, కాంగ్రెసు, ప్రజాపార్టీ, కృషికార్ లోక్ పార్టీ, యిద్దరు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం ఆరుగురు పోటీ చేస్తున్నారు ఎన్నికలతేదీ సమీపించుచున్నందున అన్ని పార్టీలవారు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు కార్లమీద, సైకిళ్లమీద శబ్దగ్రహణ యంత్రములు, జండాలు తిగిలించి తిరుగుతున్నారు

కాంగ్రెసు ప్రతినిధి తులాబంధుల నాగేశ్వరరావు, మేకా బోటిరెడ్డిగార్లు ప్రతిగ్రామము వెళ్లి బహిరంగసభలు జరుపుచూ కాంగ్రెసుకే ఓటు యిమ్మని ప్రచారం చేస్తున్నారు గ్రామస్థులు వారికి ఘనమైన స్వాగతాలు యిచ్చి కాంగ్రెసుకు ఓటు యిస్తామని వాగ్దానాలు చేస్తున్నారు

కృషికార్ లోకపార్టి అభ్యర్థి యిరుగులపాటి గోవిందరావు, ప్రజాపార్టీ అభ్యర్థి పి శివరత్నం, స్వతంత్ర అభ్యర్థులైన రామాల జయరావు, పి ప్రకాశంగార్లు, కమ్యూనిస్టు అభ్యర్థి దర్శి లక్ష్మయ్యగార్లు నియోజకవర్గములోని అన్ని గ్రామాలలోనూ తిరిగి తీవ్రంగా ప్రచారము చేసుకొంటున్నారు

## గుంటూరులో అభ్యర్థుల సన్నాహాలు

గుంటూరు, డిసెంబరు 29: జనవరులో సెహూలు వచ్చి ఎన్నికలవారి వివిధ అభ్యర్థుల భవిష్యత్తులో అంతిమ తెప్పతిగ్గ మార్పు కలుగజేయడం లేదు వివిధ అభ్యర్థులు ప్రచారంమూతిం ద్విగుణీకృతో త్సాహంతో పాల్గొనిస్తున్నారు ఇప్పుడిప్పుడే అభ్యర్థులు ప్రచార ఘట్టంలోని వివిధ పాలింపు పేమనులలోని తమ ఏజంట్లను నియమించటం, ఆయా పోలింగు బూతులవద్ద పని చేయవలసినమనుష్యులు విషయం ఆలోచించటం మొదలు పెడ్తున్నారు

గుంటూరు పార్లమెంటునీటు అభ్యర్థి రంగాగారి ప్రచారం పట్టణంలో కూడ చురుకుగా ప్రారంభమైంది అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిఅయిన డి యస్. మూర్తిగారితో చేతులు కలిపి వీరు పనిచేస్తున్నట్లు కనుపిస్తున్నది స్వతంత్ర అభ్యర్థికా పార్లమెంటునీటుకు పోటీచేస్తున్న యస్ వి యల్ నరసింహంగారు కమ్యూనిస్టులతోకలసి చురుకుగా పనిచేస్తున్నారు కమ్యూనిస్టు పార్టీవారు వీరికి పూర్తి మద్దతు యిస్తున్నారు కాంగ్రెసు అభ్యర్థి షేక్ గాలీబుసాహెబు ప్రజాపార్టి అభ్యర్థి రవి వర్మగార్ల ప్రచారం ఎక్కువగానే యున్నది.

అసెంబ్లీ నియోజక వర్గమునకు గుంటూరు పట్టణంలో సుమారు 50,000 ఓటులు చుట్టుగ్రామాల్లో సుమారు 27,000 ఓటులున్నవి

ప్రజాపార్టి అభ్యర్థి బడిపల్లి వరసీతారావు కాంగ్రెసు అభ్యర్థి పేడూరి నాగేశ్వరరావు, స్వతంత్ర అభ్యర్థి డి, యల్ మూర్తిగార్లకు పోటీ తీవ్రంగా వుంటుందని అనుకొంటున్నారు గుంటూరు పట్టణంలో ప్రజాపార్టి అభ్యర్థికి సీ గ్రామాల్లో కాంగ్రెసు అభ్యర్థికి యెక్కువగా ఓట్లు లభించగలవనికూడా అనుకొంటున్నారు (స్వ వి)

## వెంకటగిరిలో కాంగ్రెసు విజయావకాశం

వెంకటగిరి, డిసెంబరు 29 —

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిఅయిన పాదిలేటి వెంకటస్వామి రెడ్డిగారు నిన్నటివరకూ తాలూకాలోని ప్రతిగ్రామానికీవెళ్ళి కాంగ్రెసు ఆశయాలను ప్రచారంచేసి వచ్చారు కాంగ్రెసు ప్రచారకదళంవారు కూడా వూరూరా బుర్రకథలు, హరికథలనలు చేశారు ఎక్కడచూచినా ప్రజలు కాంగ్రెసుపట్ల నిశ్చయం ప్రకటిస్తున్నారు

నిన్న సాయంకాలం వెంకటస్వామి రెడ్డిగారిని వెయిముందికి పైనా జనులు కలిసి పూలదండలు వేశారు (స్వ వి)

## ఆదోని రంగంలో బలాబలాలు

ఆదోని, డిసెంబర్ 27 కర్నూలు పార్లమెంటు సీటుకు కాంగ్రెసు తరపున హెచ్ సీతారామరెడ్డి, సోషలిస్టుపార్టీ తరపున పది ముల్లా సాహెబ్ కృషికి లోక్ పార్టీ తరపున ఎస్ వెంబు అయ్యర్, స్వతంత్రులుగా బైగాది లింగనగౌడు, ఎమ్ వెంకటసుబ్బయ్య నాయుడుగార్లు పోటీ చేస్తున్నారు.

సీతారామరెడ్డి, గాజులింగన గౌడ్ గార్లు ప్రచారం మాత్రం చాలా జోరుగా సాగుతున్నది వీరుభయులూ పోటీ తీవ్రంగా వుండగలదని అనుకొంటున్నారు పది ముల్లా సాహెబ్, వెంకటసుబ్బయ్య నాయుడుగార్ల ప్రచారం అంతగా కనుపించటంలేదు ఎన్ వేంబు అయ్యరుగారు పారిశ్రామిక నిపుణులు ప్రజాబాహుళ్యంలో వీరికి అంతగా పరిచయంలేదు అయినవారు శక్తికొలది ప్రచారంచేస్తున్నారు

ఆదోని అసెంబ్లీ జనరల్ సీటుకు, వారు తమ అసంతృప్తిని బల్లడించారు.

# ఎన్నికల రోజువారీ ఫలితాలు

| పార్లమెంటు | కాంగ్రెస్ | సోషలిస్టు | ప్రజాపార్టీ | జనసంఘం | యునైటెడ్ ఫ్రంటు | కమ్యూనిస్టు | స్వతంత్ర లేబర్ పార్టీ | కృషికార్ లోక్ | షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్ | స్వతంత్రులు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పార్లమెంటు | | | | | | | | | | | | |
| ప్రజాప్రతినిధులసభ | 17 | ... | 2 | ... | 1 | — | ... | ... | ... | 3 | .. | 23 |
| రాష్ట్ర అసెంబ్లీలు | | | | | | | | | | | | |
| మద్రాసు | 375 | 3 | 1 | .. | . | ... | — | .. | 2 | ... | 1 | ... | 7 |
| హైద్రాబాద్ | 175 | 18 | 3 | ... | ... | ... | — | 3 | ... | .. | 1 | 1 | 26 |
| మైసూరు | 99 | 3 | ... | ... | ... | ... | — | .. | ... | ... | ... | ... | 3 |
| ఒరిస్సా | 140 | 5 | 1 | ... | ... | ... | — | ... | ... | ... | 1 | ... | 7 |
| మధ్యప్రదేశ్ | 232 | 23 | 1 | 1 | ... | ... | — | ... | ... | ... | 7 | 1 | 33 |
| ఉత్తరప్రదేశ్ | 430 | .. | ... | ... | ... | ... | — | ... | ... | ... | .. | .. | .. |
| వింధ్యప్రదేశ్ | 60 | .. | ... | .. | ... | ... | — | ... | ... | ... | ... | 1 | 1 |
| హిమాచల్ | 36 | 24 | ... | 3 | .. | .. | — | .. | ... | 1 | 8 | .. | 36 |
| బొంబాయి | 315 | 2 | .. | ... | ... | .. | — | ... | . | ... | .. | 1 | 3 |
| బీహారు | 330 | 1 | ... | ... | ... | ... | — | .. | .. | ... | ... | ... | 1 |
| అస్సాం | 108 | 2 | ... | .. | .. | ... | — | ... | .. | ... | ... | 1 | 3 |
| పశ్చిమబెంగాల్ | 238 | 1 | ... | .. | . | .. | — | ... | .. | ... | ... | ... | 1 |
| కూర్గు | 24 | ... | ... | ... | ... | ... | — | ... | ... | ... | ... | .. | ... |
| ఢిల్లీ | 48 | 1 | ... | ... | 1 | ... | — | ... | . | .. | ... | .. | 2 |
| మధ్యభారత్ | 99 | 1 | ... | ... | ... | ... | — | ... | ... | ... | ... | ... | 1 |
| పెప్సూ | 60 | . | .. | 1 | ... | ... | — | .. | .. | .. | .. | ... | 1 |
| పంజాబ్ | 126 | 1 | ... | ... | .. | ... | — | .. | ... | ... | ... | .. | 1 |
| రాజస్థాన్ | 160 | 7 | ... | .. | ... | ... | — | ... | ... | .. | .. | ... | 7 |
| సౌరాష్ట్ర | 60 | 3 | 2 | .. | ... | ... | — | ... | ... | ... | ... | ... | 5 |
| తిరువాన్కూర్-కొచిన్ | 108 | 30 | 5 | ... | ... | 18 | — | ... | ... | ... | 7 | 2 | 62 |
| భోపాల్ | 30 | 1 | ... | .. | .. | ... | — | .. | .. | ... | ... | ... | 1 |
| మొత్తం | 143 | 13 | 7 | 1 | 19 | | | 2 | 1 | 28 | 7 | 224 | |

## తిరుపతిలో కమ్యూనిస్టుల ప్రచారం

తిరుపతి, డిసెంబరు 29 చంద్రగిరి తాలూకా కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యాన, జానులగారి అధ్యక్షతను ఇక్కడ నిన్న జరిగిన బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల బోర్డు అధ్యక్షుడు కె ఎల్ నరసింహం గారు తిరుపతి ఆంధ్రలో 1935 నుంచి పనిచేస్తున్నదనీ, యిది ఎన్నికలలోనం పుట్టిన పార్టీకాదనీ చెప్పారు తిరుపతి అధికారంలోనికి వస్తే ఏమేమిచేయబోయేదీ చెప్పారు పార్టీ హింసావిధానం అవలంబించిందంటే అందుకు కారణం ప్రభుత్వవిధానమే నని అన్నారు చంద్రగిరి నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అయిన వి నరశరావుగారు ప్రసంగిస్తూ కాంగ్రెసు పార్టీవారు తిరిగిగులు ప్రచారాన్ని విమర్శించారు తిరుత్తిని కి చెందిన రక్షిత్ గారు తమిళంలో ప్రసంగించారు డిటిస్యూలుగా వున్న కమ్యూనిస్టులు నాగిరెడ్డి, పి రామమూర్తిగారిలను వెంటనే విడుదలచేయమనీ, ఎన్నికల ప్రచారంలో అధికారులను జోక్యం కల్పించుకోనియవద్దనీ ప్రభుత్వాన్ని కోరతూ కొన్ని తీర్మానాలు చేశారు స్వ వి

## చిత్తూరుజిల్లాలో రంగాగారి పర్యటన

చిత్తూరు, డిసెంబర్ 28 కృషికి లోక్ పార్టీ నాయకుడు ఎన్ జి రంగాగారు తమ పార్టీ అభ్యర్థులను బలపరిచేందుకు కాళహస్తి, తిరుపతి మొదలైన ప్రదేశాల్లో పర్యటించి నిన్న రాత్రి యిక్కడికు వచ్చారు

నిన్న రాత్రి యిక్కడ జరిగిన బహిరంగ సభలో పి తిమ్మారెడ్డి, పి ఎర్రపనసింహారెడ్డి, రాజగోపాల నాయుడుగార్లు కాంగ్రెసుప్రభుత్వాన్ని విమర్శించారు కిసాన్ కాని రాలేక పోయినందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ రంగాగారు కూడా అవినీతి, లంచగొండితనము మొదలైన అవకతవకలను విమర్శించారు ఇక్కడి పంటలు పాడైపోవాన్నా కాంగ్రెసువారు ఏమీచేయలేదని ఆరోపించారు తమ పార్టీ అభ్యర్థులనే బలపరచమని కోరారు స్వ వి

## రాజమండ్రికి ప్రకాశంగారి రాక

రాజమండ్రి, డిసెంబరు 30 టంగుటూరి ప్రకాశంపంతులుగారు నేటి ఉదయము యిక్కడకు ఎన్నికల ప్రచారార్థం వచ్చారు శ్రీవిద్యాడి లింగరాజు డా॥ ఎ వి నాగేశ్వరరావు, మద్దూరి శివరామకృష్ణయ్యగారు వీరికి స్వాగతమిచ్చారు కొత్త కాటాకులతో తీయారుచేసిన ప్రజాపార్టీవారి ఎన్నికలగుర్తు గుడిసెను ఒక కర్రకట్ట మీదనుంచి, కొన్ని కార్లతో జనం వెంటరాగా, ప్రకాశంగారు ఊరేగింపుగా ఊరేగారు (స్వ వి)

## పోలవరం తాలూకాలో ప్రజాపార్టీ ప్రచారం

పోలవరం, డిసెంబరు 29: జిల్లా ప్రజాపార్టీ ప్రచారక కమిటీసభ్యుడు పి రాజారావుగారు యీ తాలూకాలోని అన్ని గ్రామాలలోనూ తిరిగి ప్రజాపార్టీ ఆశయాలను వివరించి ఆ పార్టీ అభ్యర్థులైన కొంకి రామమూర్తి, బి ఎస్ మూర్తి, రంగారావు, రాజేశ్వరరావుగార్లకే ఓటిమ్మని ప్రజలను అర్థించారు పట్టిశీం, గూటాల, తాడిలూడి గ్రామాలలో కూడా వెంటపాటి సంగరాజు, చెగుపనాడ శ్రీరామమూర్తి, కొడాలి రాయుడు, పటంశెట్టి కృష్ణయ్య, కోమిరెడ్డి సూర్యనారాయణగారు పర్యటించారు జొన్నలగడ్డ వీరన్నగారు కూడా యీ బృందంతో కలసి పర్యటించారు.

## పరవాడ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం

విశాఖపట్నం, డిసెంబరు 25: పరవాడ, రావాడ, ధర్మారాయుడుపేట వగైరా గ్రామాలలో అనకాపల్లి తాలూకా అధ్యక్షుడు బండారు అప్పలనాయుడు కాంగ్రెసు అభ్యర్థి బి జి యం ఏ వరసింగరావుగార్లు సభలు చేసి కాంగ్రెసు సందేశం వివరించారు కణితి, రాజానానిపాలెం, ప్రదముసీడివాడ, గన్నవానిపాలెంలలో సమవుమందనరసింహరాజు, పురిపండా అప్పలస్వామి, డి ఏ నాయుడు ప్రభృతులు పర్యటించి కాంగ్రెసుకు ప్రజలు వోటు చేయవలసిన అవశ్యకతను వివరించారు విశాఖపట్నం కాంగ్రెసు అధ్యక్షుడు బి జి గుప్తాగారు ముడిసివాడ సభలో ఇతర పార్టీల ప్రచారానికి ప్రజలు మోసపోరాదని హెచ్చరించారు గన్నవానిపాలెంలోనూ, పెదముసీవాడలోనూ పెద్దసభలు జరిపి బి జి యం ఏ వరసింగరావుగారు తులతత్వాలను పురికొల్పుతూ కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు

కొందరు స్వతంత్ర అభ్యర్థులు తమ పేరు వినియోగించుతూ చేస్తున్న అసత్యప్రచారాన్ని నమ్మవద్దని జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు గొర్రెపాటి బుచ్చి అప్పారావుగారు హెచ్చరించారు

## సూర్యాపేట తాలూకా మూలమూలల్లో నూ కాంగ్రెసు ప్రచారం

సూర్యాపేట, డిసెంబర్ 25 ఈ తాలూకాకు చెందిన వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పట్ల ఉత్సాహం ఆనంద నిశ్వాసాలు ప్రకటిస్తూ ప్రజానీకం కదలివస్తున్నట్లుగా ఇక్కడికి వస్తున్న వార్తలవల్ల తెలుస్తున్నది

తుంగయార్తి తిమ్మాపురం పట్టీ ప్రాంతాల్లో అమృతిరెడ్డిగారికి వేలకు వేల ప్రజానీకం ఘనమైన స్వాగతం ఇచ్చినట్లు తెలుస్తున్నది "కాంగ్రెసు దేశాభ్యుదయానికి ప్రశాంతియుతి జీవనానికి నిర్వికారమైన కృషి గావిస్తున్నది మనదేశం భావిని భవ్యభాగ్యోన్నతిగా దిద్దుకొనుటలోనే చారిత్రాత్మకంగా కృషిచేస్తున్న కాంగ్రెసుకు ఓటు ఇచ్చి విజయం చేకూర్చాలని కోరుతున్నా" నంటూ ఆయా బహిరంగ సభల్లో ఉపన్యసించినట్లు తెలుస్తున్నది

కిత్తెంల గ్రామంలో, కాకు రాజేశ్వర్రావు, పి రంగారావుగార్లు బహిరంగసభలో ఉపన్యసిస్తూ, "ప్రశాంతియుతి జీవనం చేయాలంటే మీ ఓటు కాంగ్రెసుకు ఇవ్వాలి" అంటూ తెల్పారు

ఈ తాలూకాకు చెందిన, పెరూపాడ్ పట్టీలో అనిరెడ్డి రంగనాయకమ్మగారి, బి సుబ్బారెడ్డిగార్లు పెరూపాడ్, మూచారం, పాలపాడు, దోనపాడు కాళ్ళకుమ్మంపాడ్, గాజులమల్కాపురం మొదలగు గ్రామాల్లో ప్రచారంగావిస్తూ, ఆయా బహిరంగ సభల్లో శాంతియుత సౌఖ్యజీవనం చేయాలంటే, మీరు, మీ ఓట్లను కాంగ్రెసుకిచ్చి విజయం చేకూర్చాలని, కోరుతూ కూట్లాడారు

## సూర్యాపేటలో రైతుసంఘ వారి ఎన్నికల ప్రచారం

సూర్యాపేట, డిసెంబర్, 26 కాంగ్రెసు పరిపాలన కర్తవ్యాలు కూడా కొనసాగించుకుండా కూడు కంటినిండా నిద్రపట్టే కాలంకాదు ఈ అసమర్థ ప్రభుత్వం తన జాల్లు పక్షపాతాల పరిపాలనలో నీతి నియాయితీలేని కార్యక్రమాలను కొనసాగించినదని దేశం సుఖశాంతులతో ఉండాలంటే మీ ఓటు రైతుసంఘానికే వేయాలి అంటూ సూర్యాపేట రైతు సంఘ పక్షాన స్థానిక స్కూల్ ఆవరణలో ఏర్పరచబడిన 10 వేల ప్రజానీకంగల బహిరంగ సభలో జె వెంకట్రాజీ ఫంట్ తరపున ఎన్నికల ప్రచారం గావిస్తూ జడుట్ల రామచంద్రారెడ్డిగారు మాట్లాడారు

రావివారాయణ రెడ్డిగారు వస్త్రరవి ఏర్పరచబడిన ఈ బహిరంగసభకు అయిన రామందుకు విచారం వెలిబుచ్చుతూ, ఆయనజబ్బు రమ్మని పిలిచి చేయకూడదని ఆయన ఆరోగ్యంబాగుండ లేదనీ ఆయన పలుప్రదేశాలు బహిరంగ సభలో జిల్లా మిత్రులు అంగీకరించరనీ తెల్పారు

తూనూరు వేళంలో కె చిన్నవెంకట్రాం రావు, నీలాబిళ్ళవాధం ధర్మచిత్తం- ఉప్పల మల్చూరు ప్రభృతులు కాంగ్రెసును ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడారు. మాకు ప్రభుత్వం వచ్చిన 24 గంటల్లో అవసరమైన మార్పులన్నీ చేస్తాము, అంటూ చెప్పారు.

## ఒంకులూరుగ్రామంలో అగ్నిప్రమాదం

### సత్వరసహాయ మవసరమని ప్రభుత్వానికి లచ్చన్నగారివిజ్ఞప్తి

బాపట్ల, డిసెంబరు 31: ఈ 26 మధ్యాహ్నం 3 గంటలప్పుడు పొంపేటతాలూకాలోని ఒంకులూరు గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 171 యిండ్లు కాలిపోయినవని గొతుల దున్నగారు తెలుపుతున్నారు అగ్నిప్రమాదం జరిగే సమయానికి ఆ యిండ్లలోని వారందరూ బయటపనులకు పోయివున్నారనీ, మామూలుగా తాగేనీటికి అవస్థగా వుంటే ఈ గ్రామంలో విప్పనకు ఆర్పేందుకు సాధ్యపడలేదనీ వారు ప్రకటిస్తున్నారు కడుపేదలైన బర్మా కొండికీకులు వారి సంతతివారు యిప్పుడీవిధంగా తిండిగింజలతో సర్వస్వమూ కోల్పోయి కట్టు బట్టలతో మాత్రం మిగిలివున్నారనీ, వీరికి తగిన సహాయం ప్రభుత్వం చేయవలసి వున్నదని లచ్చన్నగారు తెలియచేస్తున్నారు

## నెహ్రూ ఉపన్యాసం వింటూ ప్రసవించిన మహిళ

ఖరగ్‌పూరు, డిసెంబరు 31 ఖరగ్‌పూరు 'ఖాళ్ ఇన్‌స్టిట్యూట్‌లో' నేటి ఉదయము 50 వేలమంది సమక్షంలోనున్న సభలో పండిత నెహ్రూ ఉపన్యసించారు ఈ ఉపన్యాసం వింటూ ఒక తెలుగుకుటుంబ స్త్రీ భారతదేశానికి ఒక మూడిన పొదని ప్రకటించింది ఈ శిశుజననంవల్ల స్త్రీలు కూర్చున్న ప్రదేశంలో తొక్కిడి ప్రారంభమైంది వాలంటీర్లువెళ్లి పరిస్థితులను చక్కచేసి వచ్చారు. మూడు శిశువులను వెంటనే ఆసుపత్రికి చేర్చారు.

## కమ్యూనిస్టు నాయకుని డిటెన్షన్ గడువు హెచ్చింపు

హైదరాబాదు, డిసెంబరు 31 సంస్థానకమ్యూనిస్టుపార్టీనాయకుడు డా॥ రాజాబహదూర్ గౌడుగారి డిటెన్షన్ గడువు నేటితో తీరిపోయింది కాని, అధికారులు ఆగడువును ఇంకో 3 మాసాలు పెంచినట్లు తెలుస్తున్నది.

# మద్రాసువార్తలు

మదరాసు, డిసెంబరు 30 "ఓజాన్ విస్టార్" అనే ఓడ అమెరికా నుండి 9,227 టన్నుల గోధుమలతో డిసెంబరు 28 తేదీన మదరాసు రేవు చేరింది ఇక్కడి మైసూరు నిమిత్తం 1500, హైదరాబాదు నిమిత్తం 500 టన్నుల పరుకు దింపి మిగతా పరుకుతో కలకత్తా వెడుతుంది

సేవాసమాజం విజయవాడ డివిజనల్ కమిటీవారు రూ 80 జీతంతో 8 పడకలకు వీలయిన ప్రసూతి విభాగమును విజయవాడప్రభుత్వ ఆస్పత్రిలో కట్టించి, అమర్చి నిర్వహణ నిమిత్తం ప్రభుత్వానికి అప్పగిస్తామన్న వాగ్దానమును ప్రభుత్వంవారు స్వీకరించినట్లు ప్రకటించారు

అనంతపురం, బళ్లారి, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లోని 14 ప్రైమరీ ధూమితఖాత్యాంకులకు అప్పులకు సంబంధించిన లావాదేవీలమీద బయట తిరిగి చూసేనిమిత్తం అదనంగా 14 మంది సూపర్ వైజర్లను నియమించుటకు అయ్యే ఖర్చుతోంది సాలుకు రు 500 లు విరాళమిచ్చుటకు ప్రభుత్వం వారు మంజూరు చేశారు ఈ విరాళం సూపర్‌వైజర్లను నియమించి నప్పటి నుండి 1954 జూ